స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

షైన్
సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల
ప్రత్యేకతలు
పూర్తిగా/పాక్షికంగా కదులుతున్న పళ్ళతో బాధపడుతున్న వారికి అత్యాధునిక పద్ధతిలో ఫిక్సిడ్ పళ్ళు అమర్చుట.
ఇంప్లాంటేషన్.
ఎత్తుపళ్ళు, వంకరపళ్ళు సరిచేసే చికిత్స.
రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్.
డా॥ SK. మహమ్మద్ అలి
కాస్మెటిక్ డెంటల్ సర్జన్
18-1064, పోలీస్ పెంటయ్యబజార్ లైన్, సంతపేట, నెల్లూరు-524 001. ఫోన్ : 0861 - 2340032

జమీన్ రైతు


a ★★★ hotel with 5 star comforts
D.R. UTTHAMA ★★★ HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

సంపుటి : 80 సంచిక : 3 16-1-2009 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

తెలంగాణా తలుపులు మూత!

తెలంగాణా ఇవ్వకుండా టీఆర్ఎస్‌తో పొత్తు లేకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తానని అధిష్టానానికి హామీ ఇచ్చాడు వైఎస్.

రాజు కంటే మొండివాడు బలవంతుడని సామెత. తెలంగాణా సీనియర్ల విషయంలో దాన్ని రుజువు చేశాడు ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి. ఎన్నికల లోపల తెలంగాణాపై ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, టిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోవాలని పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్‌తో సహా తెలంగాణా సీనియర్లు చేసిన ఆగం, అరణ్య రోదన అయిపోయింది. వారెంత అరిచి గీపెట్టినా అణుమాత్రం చలించలేదు ముఖ్యమంత్రి. ఈ విషయంలో మొదట నుంచి ఆయనది అదే పట్టుదల. తెలంగాణా ఇవ్వకుండా, టిఆర్ఎస్‌తో పొత్తు లేకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించి చూపిస్తానని అధిష్టానానికి నమ్మకంగా హామీ ఇచ్చాడు. ఆయన రాజకీయ సమర్థత మీద విశ్వాసం వున్న సోనియాగాంధీ, ఎవరెన్ని చెప్పినప్పటికీ ఆయన మాటనే మన్నించింది.

టిఆర్ఎస్‌ను తెలుగుదేశం ఆధ్వర్యంలోని మహాకూటమిలో కలపాలని కెసిఆర్ నిర్ణయించాడు. తెలంగాణా సీనియర్లకు ఆశనిపాతం వంటి పరిణామం ఇది. దీన్ని ఆపడానికి వారు చేయని ప్రయత్నం లేదు. చివరి నిముషంలో డిఎస్ ఢిల్లీ వెళ్లి జైపాల్ రెడ్డిని ఆశ్రయించాడు. మీరైనా సోనియా గాంధీకి చెప్పండని బ్రతిమలాడాడు. టిఆర్ఎస్‌తో పొత్తు లేకుండా, తెలంగాణా ఇస్తామని చెప్పకుండా ఎన్నికలకు వెళ్తే, తమ సీట్లన్నీ గోవింద కొడతాయని మొత్తుకొన్నాడు. ఆ అభిప్రాయంతో ఏకీభవించినప్పటికీ, సోనియా గాంధీ వద్దకు వెళ్లి వైఎస్‌కు వ్యతిరేకంగా వాదన చేయడానికి జైపాల్‌రెడ్డికి ధైర్యం చాలలేదు. ముందు మీరు వెళ్లి వివరంగా చెప్పండి, దానిపై ఆమె నన్ను అడిగితే అప్పుడు చెప్తాను అన్నాడట జైపాల్‌రెడ్డి. ఆయన రాజకీయ శైలి అట్లానే వుంటుంది. ఏమి చేసినా తన చేతికి మట్టి అంటకూడదన్నది సిద్ధాంతం. మరొక సీనియర్ నేత జి.వెంకటస్వామికి ఇంటర్వ్యూ ఇవ్వడానికి కూడా ఇష్టపడలేదు సోనియాగాంధీ. ఆయన వస్తే తెలంగాణా లొల్లి తప్ప మరేమీ వుండదని విసుక్కొంటున్నారామె. ఎం.సత్యనారాయణరావు, ఉప్పునూతల పురుషోత్తమరెడ్డి, నరసారెడ్డి, కె.కేశవరావు, వి.హనుమంతరావు వంటి సీనియర్లందరూ గోడు గోడు మంటున్నారు. వైఎస్ మీద కారాలు మిరియాలు నూరుతున్నారు. కానీ అవన్నీ అసమర్థుడి దీనాలాపనలు మాత్రమే. వాటిని పట్టించుకొనే వారు లేరు.

సగం తెలంగాణా జిల్లాలలో తెలంగాణా సెంటిమెంట్ వుందని తెలిసీ, టిఆర్ఎస్‌కు ఆయా ప్రాంతాలలో 35శాతం పైగా ఓటు బ్యాంకు వుందని తెలిసీ, టిడిపి, టిఆర్ఎస్ ఒక కూటమిగా కలిస్తే, కాంగ్రెస్ చాలా వెనుకబడి పోతుందని తెలిసీ, ఈ విషయంలో ముఖ్యమంత్రి అంత మొండిగా ఎందుకు వున్నాడన్నది ప్రశ్న. మహాకూటమి ఏర్పాటు తర్వాత కూడా ఏ ధైర్యంతో కాంగ్రెస్‌ను గెలిపిస్తానని చెప్పున్నాడన్నది ఇంకా పెద్ద ప్రశ్న. ఆయన నమ్మకానికి, సాహసానికి హేతుబద్ధత వుందని ఎవరూ భావించడం లేదు.

తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు సమ్మతిస్తే, నదీ జలాల వాటా పంపకంలో వచ్చే సమస్యల వల్ల రాయలసీమకు శాశ్వతంగా అన్యాయం జరుగుతుందన్న అభిప్రాయంతోనే ఆయన ఇంత పెద్ద రాజకీయ సవాలుకు సిద్ధపడ్డారని చెప్తున్నారు. తాను అధికారంలో వుండగా తెలంగాణా ఏర్పాటుకు తీర్మానం జరిగిందన్న అప్రతిష్ట తెచ్చుకో

కొరవ 14వ పేజీలో

సత్యంతో ఎన్ని సమస్యలో....!

> "ధన సంపాదనకు దగ్గరి మార్గాలు చూపడంలో వైఎస్ అనుసరించిన ఉదారత్వం వల్లనే సత్యం రామలింగరాజు తన కంపెనీని బలిపెట్టేంత దురాశకు వెళ్లాడని ప్రధాని మన్మోహన్‌సింగ్ అభిప్రాయపడుతున్నాడు."

సత్యం కంప్యూటర్ సర్వీసెస్ కుంభకోణం ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి పెద్ద తలనొప్పిగా పరిణమించింది. నిజానికి, ఈ కుంభకోణంతో ప్రభుత్వానికి గానీ, తనకు కానీ ఎటువంటి సంబంధం లేదు. కనీసం దానిపై చర్య తీసుకొనే అధికారం కూడా తనకు లేదు. అది ఒక ప్రయివేటు కంపెనీ వ్యవహారం. దానిపై కేంద్ర ప్రభుత్వానికి చెందిన సంస్థలకు మాత్రమే నియంత్రణ వుంటుంది. అయినాసరే ఈ కుంభకోణం రాజశేఖరరెడ్డికి సవాలక్ష సమస్యలు తెచ్చి పెడుతున్నది.

కాంగ్రెస్ అధిష్టానం, మరీ ముఖ్యంగా ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, ఈ విషయంలో వైఎస్ మీద కినుక వూనినట్లు చెప్తున్నారు. ధన సంపాదనకు దగ్గరి మార్గాలు చూపడంలో వైఎస్ అనుసరించిన ఉదారత్వం వల్లనే, సత్యం రామలింగరాజు తన కంపెనీని బలి పెట్టేంత దురాశకు వెళ్లాడన్నది ప్రధాని అభిప్రాయం. రాజకీయాలలో అవినీతి ఒక దశవరకు తప్పకపోవచ్చు కానీ, దేశ ప్రతిష్టను, కార్పొరేట్ రంగ భవిష్యత్తును నాశనం చేసే స్థాయికి అవినీతి విశ్వరూపం చేరుకోవడం సహించరాని విషయమని వ్యాఖ్యానించారట ప్రధాని. సత్యం రామలింగరాజు కుటుంబానికి చెందిన మేటాస్ సంస్థలకు వేలాది ఎకరాల భూమి,



వేల కోట్ల రూపాయల కాంట్రాక్ట్ పనులు అప్ప చెప్పడంలో ముఖ్యమంత్రి పాత్రపై అధిష్టానం ఆగ్రహంతో వున్నట్లు చెప్తున్నారు. ఢిల్లీలో తను చాలా పెద్ద సంజాయిషీ ఇచ్చుకోవల్సిన పరిస్థితి ఎదురు కానున్నదని ముఖ్యమంత్రికి బాగా అర్థమైంది.

నిజానికి ఈ విషయంలో ప్రజాభిప్రాయం, రామలింగరాజు పట్ల సానుకూలంగా వుంది. సత్యం సంస్థ ద్వారా వేలాది మందికి ఉద్యోగాలు ఇచ్చి, ఆయా కుటుంబాల జీవన స్థితిగతులను అనూహ్య రీతిలో అభివృద్ధి చేయడమే అందుకు కారణం. సత్యంలో జరిగిన గోల్మాల్ వల్ల ప్రజలకు వచ్చిన నష్టం ఏమీ లేకపోవడం కూడా ఒక కారణం. షేర్లలో పెట్టుబడి పెట్టినవారు తప్ప సాధారణ ప్రజలందరూ రామలింగరాజును అయ్యో పాపం అంటున్నారే తప్ప, శాస్తి జరిగిందని శాపనార్థాలు పెట్టడం లేదు. ఇందులో ముఖ్యమంత్రి తప్పు వుందని ఒక్కరు కూడా వ్యాఖ్యానించడం లేదు. జనాభిప్రాయం ఇంత సానుకూలంగా వున్నప్పుడు, అధిష్టానం మాత్రం అలుక వహించడం ఏమిటన్నది ముఖ్యమంత్రి ఆవేదన.

అయితే సత్యం వల్ల నేరుగా తనకు ఇబ్బంది లేకపోయినప్పటికీ, మేటాస్ కంపెనీకి అప్పచెప్పిన మెట్రో రైలు, మచిలీపట్నం పోర్టు వంటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులు నిలిచిపోయే పరిస్థితి తలెత్తడం ముఖ్యమంత్రికి సంకటంగా మారింది. మూడేళ్ల క్రితం వరకు ఏడాదికి వంద కోట్ల రూపాయల టర్నోవర్ కూడాలేని కంపెనీకి ఒకేసారి



38వేల కోట్ల రూపాయల పనులు ఎట్లా అప్పచెప్పారు అన్న ప్రశ్నకు ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు. ఏ కాంట్రాక్ట్ పని అప్పచెప్పినా ముఖ్యమంత్రితో సహా ప్రభుత్వంలోని వారందరూ నిర్ణీత పర్సంటేజీలు తీసుకోవడం రాజశేఖరరెడ్డి సర్కారులో సర్వ సాధారణ విషయం. దాదాపుగా మేటాస్ స్థాయిలోని పెద్ద సంస్థలన్నీ ఆయనకు తమ పనుల దామాషాలో కమీషన్ ముట్ట చెప్తూ వస్తున్నాయి. ఎన్నికలకు ముందుగా మేటాస్ ఇబ్బందులలోపడి పోవడంతో, ఆ మేర ముఖ్యమంత్రికి రాబడి తగ్గినట్లే లెక్క. ఆ మొత్తం కొన్ని వందల కోట్ల రూపాయలలో వుంటుందని చెప్తున్నారు. దాని ప్రభావం ఎన్నికలకు నిధుల సేకరణ మీద చూపుతుంది. ఆ లోటును ఇంకెక్కడో పూరించుకోవాలి. ఎన్నికలలోగా అది జరిగే పనా అన్నది సమస్య.

మెట్రో రైలు కాంట్రాక్ట్ రద్దు చేస్తే తిరిగి టెండర్లు పిలవడం ఆలస్యంతో కూడుకొన్న పని. ఒకవేళ పిలిచినా ఈ ఆర్థిక మాంద్యం రోజులలో దానికి టెండర్ వేసే కంపెనీ దొరకకపోవచ్చు. ఎంతో ప్రచారంతో ప్రారంభించిన ప్రాజెక్ట్ మూలపడే స్థితికి రావడం ముఖ్యమంత్రి మనసు బాధపెడుతున్నది.

70 ఏళ్ల క్రితం ఈ వారం

జస్టీసు పార్టీకి రాజా రాజీనామా

జస్టీసు పక్షీయుల కుల విద్వేషా నలం రగుల్కొల్పుతున్నారని మరీ మొన్న జరిగిన సభా తీర్మానాలు జాతీయాభి వృద్ధికే తప్పు త్రోవలుగా వున్నాయని సహించలేక తన సభ్యత్వానికి స్వస్తి చెప్పారు. పెద్దన్న బొబ్బిలి రాజాగారే రాజీనామా ఇచ్చినప్పుడు చిన్నన్న పట్టు కొని వ్రేలాడతాడా ఆ కమ్యూనిస్టు పద విని. సెహబాస్! యిప్పటికైనా కళ్లు తెరి చారు కాని, ఆచారాలు మారవచ్చు గాని, మనిషి స్వభావాలు మారడం యుగాలు పట్టాయంటారు. నిజం కాదు కదా కొంపదీసి.

20-1-1939

పేజీలు: 20 వెల: అర్ధణా

ఏర్పేడు వద్ద విమానం బ్రద్దలు

తాతా మెయిలు విమానం మద రాసునకు టపా తీసుకొనుపోవునది ఈనెల 11తేది ఉదయం ఏర్పేడు దగ్గర నాచనేరి గ్రామమునకు 8మైళ్ల దూర మున వెలిగొండలలో నొకభాగమగు కొండ అడుగుభాగమున కూలెను. వుద యమున వర్షము కురియుచూ, దట్ట మగు మేఘములుండి, వైమానికుని కండ్లు కనబడకపోయి విమానము నడు పుట దుస్సాధ్యమగుట వలన 1200 అడుగుల ఎత్తున కొండకు కొట్టుకొని ప్రమాదము సంభవించెనని వూహించ బడెను. పెట్రోలు ట్యాంక్ కాలిపోయి ఆ విమానవు రెక్కలు ఆ లోయలో మరొక ప్రాంతమున పడియుండెను.

కాంగ్రెస్ అధ్యక్షతకు ముగ్గురు అభ్యర్థులు

త్రిపురలో జరుగు కాంగ్రెస్ మహా సభలకు సుభాస్ చంద్రబోసు, అబ్దుల్ కలాం అజాద్, పట్టాభిగారల పేర్లు సూచింపబడియున్నవి. వీరిలో ఎవరై నను వుపసంహరించుకొనదలచిన ఈ నెల 25తేది లోపుగ అట్లు చేయ వలెను. లేనిచో 29తేదీన అన్ని రాష్ట్రా లలోనూ ఓటింగు జరుగును.

పాపం, పాలస్తీనా!

పాలస్తీనా భూభాగంలోని గాజా ప్రాంతంపై ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతూనే వున్నాయి. ఇప్పటివరకు పన్నెండు వందల మందికిపైగా ప్రాణాలొదిలారు. వేలాది మంది గాయాలతో అలమటిస్తున్నారు. వారి గాయాలకైన రక్తం తుడవడానికి దూది కూడా లేదు పాలస్తీనాలో. గత పద్దెనిమిది నెలలుగా గాజా ప్రాంతం చుట్టూ సైన్యంతో దిగ్బంధించి వుంది ఇజ్రాయిల్. 15లక్షల మంది ప్రజలు ఆహారం, మందు మాకులు లేక మలమల మాడిపో తున్నారు. ఇజ్రాయిల్ మిస్సైల్ దాడులలో చనిపోయిన వారికి పది రెట్ల సంఖ్యలో ఆకలి మంటలతో, ఆస్పత్రులలో వైద్యం అందక ప్రాణాలొదిలారు పాలస్తీనియన్లు. తమ గోడు చెప్పుకోవడానికి, ఆర్తనాదాలు వినిపించడానికి పాల స్తీనియన్లకు ప్రపంచంలో ఒక్క దేశాధినేత కూడా కనిపిం చడం లేదు. ప్రపంచం యావత్తు వారిని అనాథలుగా చూస్తున్నది; మీ చావు మీరు చావండని వదిలివేస్తున్నది. అత్యంత దుర్మార్గము, దారుణము, దానవత్వ సమానము అయిన నేరం ఇది.

పాలస్తీనాది ఆది నుంచి వివాదాస్పద చరిత్ర. క్రీస్తు పూర్వం నుంచి పాలస్తీనా ఉనికి వుంది. మధ్యధరా సము ద్రం, జోర్డాన్ నదుల మధ్య ప్రదేశాన్ని పాలస్తీనా అని పిలిచేవారు. వేల సంవత్సరాల పాటు వారిది స్వతంత్ర రాజ్యం. 19వ శతాబ్దంలో పాలస్తీనాను బ్రిటీష్ వ్యాపా రులు ఆక్రమించారు. ఆ తర్వాత పరిణామాలలో పాలస్తీనా భూ భాగం నుంచి చీలి జోర్డాన్, సిరియా, లెబనాన్ దేశాలు ఏర్పడ్డాయి. ఈ వివాదాలు పరిష్కరించడానికి 1920లో పాలస్తీనియన్లకు ఒక ప్రత్యేక ప్రాంతాన్ని కేటాయించింది బ్రిటీష్ ప్రభుత్వం. అయితే 1948లో యూదులు ఇందులో కొంతభాగాన్ని ఆక్ర మించి, ఇజ్రాయిల్ పేరుతో ఒక దేశాన్ని సృష్టించారు. అం తకు క్రితం వరకు యూదులు సంచార జీవులు. తమ కంటూ ఒక స్వంత దేశం వుండాలనే కాంక్షతో ఈ ప్రాం తంపై దురాక్రమణ చేశారు. అమెరికా ఒత్తిడి మీద ఐక్య రాజ్య సమితి పాలస్తీనా భూభాగాన్ని రెండుగా విభజించి, యూదులు, అరబ్‌లకు పంపిణీ చేసింది. ఆ ఒప్పందం ప్రకారం క్రైస్తవులకు, మహమ్మదీయులకు కూడా పవిత్ర ప్రదేశమైన జెరూసలెం నగరం ఐక్యరాజ్యసమితి పర్యవే క్షణలో నడవాలి. అయితే ఈ విభజనను పాలస్తీనియన్లతో పాటు, అరబ్ దేశాలన్నీ తిరస్కరించాయి. కానీ అమెరికా, బ్రిటిష్ ప్రభుత్వాలు ఇజ్రాయిల్ ఏర్పాటును ప్రకటించి వేశాయి. దీనిపై సిరియా, లెబనాన్, జోర్డాన్ వంటి అరబ్ దేశాలు ఇజ్రాయిల్‌పై యుద్ధానికి పూనుకొన్నాయి. అయితే అమెరికన్ సేనల మద్దతుతో ఇజ్రాయిల్ ఆ యుద్ధంలో విజయం సాధించింది. అప్పటి నుంచి ఇజ్రాయిల్, పాలస్తీనాల మధ్య ఘర్షణ కొనసాగుతూనే వుంది. యాసర్ అరాఫత్ బ్రతికి వున్నంత కాలం, పాలస్తీనాకు న్యాయం చేయడానికి ప్రపంచ దేశాధినేతల చుట్టూ ప్రదక్షిణలు చేశాడు. ఆ కోరిక తీరకుండానే మరణించాడు. ఈ లోగా అమెరికా సహాయంతో ఇజ్రాయిల్ అత్యంత శక్తివంతమైన సైన్యాన్ని నిర్మించుకొన్నది. అత్యాధునిక ఆయుధాలు సమ కూర్చుకొన్నది. మరొకప్రక్క అరబ్ దేశాలన్నీ ఏదో ఒక ఖల హీనతతో అమెరికా తొత్తులుగా మారిపోయాయి. పాల స్తీనా ప్రజలకు సహాయం చేయడం సంగతి అటుంచండి, పలకరించడానికి కూడా భయపడి పోతున్నారు. ఈ నిస్స హాయతతో తీవ్రవాదమార్గాన్ని అనుసరించారు పాలస్తీని యన్లు. తమకున్న జీవించే హక్కు, తమ భూభాగంపై తమ స్వాతంత్ర్యాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి ఇజ్రా యిల్ మీద గెరిల్లా పోరు చేస్తున్నారు. దీనికి హమస్ అనే వర్గం నేతృత్వం వహిస్తూ వచ్చింది. అయితే దాని నుంచి చీలిపోయిన కొందరు పాలస్తీనియన్లు ఫతాహ్ అనే మరొక వర్గాన్ని తయారు చేసుకొన్నారు. వీరిద్దరి మధ్య దాయాది పోరు నడుస్తున్నది. ఆ అనైక్యతను ఆసరాగా చేసుకొన్న ఇజ్రాయిల్, అమెరికాలు ఫతాహ్ వర్గాన్ని మచ్చిక చేసుకొ న్నాయి. వారు పాలస్తీనా భూభాగంలోని వెస్ట్‌బ్యాంక్ అనే ప్రాంతంలో కేంద్రీకరించేట్లు చూశారు. మరొక భాగమైన గాజాలో హమస్ వర్గం నివాసం వుంటున్నది. ఇప్పుడు ఇజ్రాయిల్ దాడులు చేస్తున్నది ఈ గాజా ప్రాంతంపైనే.

యాసర్ అరాఫత్ బ్రతికి వున్న కాలంలో ఇరాన్, ఇరాక్, సిరియా, ఈజిప్ట్ వంటి అరబ్ దేశాలతో పాటు, మన దేశం కూడా పాలస్తీనాకు మద్దతు పలికేది. ఇందిరాగాంధీ హయాంలో యాసర్ అరా ఫత్‌కు మనదేశంలో అత్యంత ప్రాధాన్యత లభించింది. రాజీవ్ గాంధీ కూడా దాన్ని కొనసాగించాడు. ఆ భయంతో ఇజ్రాయిల్ చాలా తగ్గి వుండేది. కానీ ఇప్పటి ప్రధాని, కాంగ్రెస్ నేత సోనియా గాంధీ అమెరికాకు వంత పాడడమే తమ విదేశాంగ విధానంగా పాటిస్తున్నారు కాబట్టి, పాలస్తీనా ఆర్తనాదాలను వినిపించుకోవడం లేదు. మరొకప్రక్క అరబ్ ప్రపంచం మొత్తం అమెరికా అంటే భయపడి పోతున్నది. దీన్ని అలుసుగా తీసుకొన్న ఇజ్రా యిల్, పాలస్తీనాను శాశ్వతంగా నాశనం చేయడానికి తన సైనిక శక్తిని వాడుతున్నది. ఐక్యరాజ్య సమితితో సహా మొత్తం ప్రపంచ దేశాలు దాన్నొక వినోదంగా చూస్తు న్నాయి.

ఇంత కంటే ఘోరం, దారుణం వుండదు. సైనికంగా శక్తివంతమైన ఒక దేశం మరొకదేశం ప్రజల మీద అత్యా చారాలు చేస్తుంటే, వేలాదిమందిని నిర్దాక్షిణ్యంగా చంపు తుంటే తతిమా దేశాలు పట్టించుకోక పోవడం నాగరికతకే అపచారం. దేశాల యుద్ధోన్మాదాన్ని నివారించవల్సిన ఐక్య రాజ్య సమితి సైతం నిర్వీర్యం కావడం ప్రపంచ భవిష్య త్తుకు పట్టిన ప్రారబ్దం. ఈ ధోరణి వల్ల ముందు ముందు బలం కల్గిన దేశాలు బలహీన దేశాల మీద అత్యాచారా లకు దిగడం ఆనవాయితీగా మారిపోతుంది. అది ప్రపంచ శాంతికి ఎంత భంగకరమో చెప్పనవసరం లేదు.

50 ఏళ్ల క్రితం ఈ వారం

కర్తం కృష్ణారెడ్డికి ఉరిశిక్ష

30-8-53 తేది ఉదయం ములు మూడి వాస్తవ్యుడు కండె రామకృష్ణ య్యను, నెల్లూరు క్రొత్తహాలు సమీ పంలో కొట్టి హత్య జేసినారని కర్తం కృష్ణారెడ్డి, వీనుగ మల్లారెడ్డి, వేమిరెడ్డి సుందరరామిరెడ్డి గారలపై పెట్టబడిన కేసును, నెల్లూరు అడిషనల్ సెషన్సుజడ్జి డబ్ల్యు వి.వి.సుందరరావుగారు విచా రించి ఈరోజు (16తేది) తీర్పు చెప్పు-

మొదటి ముద్దాయి కర్తం కృష్ణా రెడ్డి దారుణంగా హత్య జేసినట్లు రుజు వైందనీ, అతను సమాజానికి వేరుపురు గని వెలిబుస్తూ, అతనికి ఉరిశిక్ష విధిం

16-1-1959

పేజీలు: 8 వెల: 0-3-0

చారు. రెండవ ముద్దాయి వీనుగ మల్లా రెడ్డి హత్యను ప్రోత్సహించినాడని అభి ప్రాయపడుతూ యావజ్జీవఖైదు విధిస్తూ మరొక సెక్షన్ క్రింద 3 సంవత్సరాల శిక్ష విధిస్తూ గూడా తీర్పు చెప్పారు.

మూడవ ముద్దాయి వేమిరెడ్డి సుందరరామిరెడ్డి ఈ హత్యకు కుట్ర పన్నినాడని విశ్వసిస్తూ, ప్రాసిక్యూషన్ దానికి తగిన సాక్ష్యాధారం సేకరించక పోయిందని, న్యాయశాస్త్రరీత్యా సుందర రామిరెడ్డికి శిక్షించుటకు అవకాశం లేకుండా పోయిందన్నారు.

మాగుంట కోటారెడ్డి మరణం

ఇందుకూరుపేట హైస్కూల్ దాత; మైకా, ఇనుపరాతి గనులలో లక్షలు గడించిన సంపన్నుడు, శ్రీ మాగుంట కోటారెడ్డి గారు చాలాకాలంగా అస్వస్తు లుగా వుంటూ 11తేది నెల్లూరులో మర ణించారు. చనిపోవునప్పటికి వారి వయస్సు 70 సంవత్సరాలుంటుంది. అంత్యక్రియలు వారి స్వగ్రామమైన కొమ రికలో జరిగింది. వీరు ముంగలదొరువు శ్రోత్రియంలో గూడా ప్రాథమిక పాఠశా లకు స్థలాన్నిచ్చి, భవనాన్ని కట్టించియి చ్చారు. వారి పుత్రులకు, ఆప్త బంధు వర్గానికి మా సానుభూతి.

సత్య ద్రోహం!

దేశీయంగా అతి పెద్ద ఐటి సంస్థ లలో ఒకటైన సత్యం కంప్యూటర్ సర్వీ సెస్ అధినేత రామలింగరాజు ఇన్నాళ్లు ఆర్థిక కార్యకలాపాల్లో తాను చేసిన ఘోరతప్పిదాలను తెలియజేస్తూ ప్రజ లకు బహిరంగ లేఖ వ్రాసారు. ఈ లేఖతో మూడు లక్షల మంది మదు పరులు, 53వేల మంది కంపెనీ వుద్యో గుల కొంప కొల్లేరయ్యింది. లేని నగదు నిల్వలు వున్నట్లుగా, 376 కోట్ల మేరకు రాని వడ్డీని వచ్చినట్లు మాయచేయ డమేకాదు. 1230 కోట్ల అప్పుల్ని కప్పి పుచ్చామన్నది రామలింగరాజు ఒప్పు కోలు. కంపెనీ వాపును చూపి బలు పుగా భ్రమింపజేసి రాజు చేసిన సత్య ద్రోహంతోనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు మేలుకోవాలి. సత్యం సంస్థను నమ్మి మోసపోయిన ఇన్వెస్టర్లు, వుద్యో గులను ఆదుకోవాలి.

కె.సత్యనారాయణ నెల్లూరు

తప్పుల తడికలుగా ఓటర్ల జాబితాలు!

ఓటర్ల పేర్ల నమోదు, విచారణ, ఫోటోలు తీయించడంలో రెవిన్యూ శాఖాధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవ హరించారు. ఇళ్లకు వచ్చి కొత్తగా పేర్లు నమోదు చేసుకోలేదు. పేర్ల నమోదుకు దరఖాస్తులు ఇచ్చిన వారి విషయమై విచారణ చేయలేదు. ఫోటోలు తీయించే కార్యక్రమం పూర్తిగా తూతూమాలిష్‌నే.

జనవాణి

దీనివల్ల అర్హులు ఓట్లు కోల్పోయారు. జాయింట్ కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి జిల్లా కేంద్రంలో చేరి ప్రకట నలు మినహా ఓటర్ల జాబితాల తయా రీని మండల కేంద్రాలకు వచ్చి పరిశీ లించక పోవడం వల్ల అవి అబందరగా తయారయ్యాయి.

ఎ.ప్రశాంత్ కోవూరు

ఇజ్రాయిల్ చర్యలు గర్హనీయం!

పాలస్తీనా ప్రజలను ఇజ్రాయిల్ దేశం పాశవికంగా పొట్టన పెట్టు కొంటుంది. గత పక్షం రోజులుగా ఏక పక్షంగా బాంబుల వర్షం కురిపిస్తూ వేలాది మంది ఉసురు పోసుకొంది. వీరిలో చిన్నారులు ఎక్కువ సంఖ్యలో వుండడం బాధాకరం. ఇజ్రాయిల్ 1948లో పాలస్తీనా ప్రజల మాతృ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకొని జన్మించింది. అంతకు ముందు దీనికి ఉనికే లేదు. ప్రపంచంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషించే అమెరికా నైతిక మద్ద తుతో ఇజ్రాయిల్ రెచ్చిపోతుంది. ప్రపం చంలో శాంతిని కోరే ప్రజలంతా పాల స్తీనా ప్రజలకు మద్దతు పలకాలి.

ఎమ్డీ రాషీద్ నెల్లూరు

ఇవేం ఎస్ఎంఎస్‌లు?

ఏన్ ఒక స్నేహితుడు ఇంకొకడికి ఒక ఎస్ఎమ్ఎస్ చేశాడు. ఏమనంటే ఎంతోమంది కడుపుకొట్టి, వారి ఉసురు పోసుకొన్న సత్యం కంపెనీ అధినేత రామలింగరాజును కాపాడి, ఈ రొంపి నుంచి గట్టెక్కించమని దేవుడిని ప్రార్థిం చాలట మేము. మనం అట్లా ప్రార్థిస్తే వెధవల్ని కాపాడేంతటి వెధవా ఆ దేవ దేవుడు? కొంచమైనా బుద్ధి వుండక్కర్లేదా ఇలాంటి ఎస్ఎమ్ఎస్‌లు పంపే వారికి.

తూపిలి వనమాలి నెల్లూరు

బుచ్చి పంచాయితీ నిర్వాకం!

బుచ్చిరెడ్డిపాళెం గ్రామ నడిబొడ్డు నుంచి వెళ్లే రేబాల కాలువలో ఇటీవల ప్రొక్లెయిన్‌తో పూడికతీసి ఆ చెత్తా చెదారాన్ని గట్టున వేశారు. దీన్ని పంచాయితీ తొలగించలేదు. ఈ కాలు వకు ఇరువైపులా వందలాది కుటుం బాలు నివసిస్తున్నాయి. వీరంతా ఈ దుర్గంధం మధ్యే రోజువారీ కార్యక మాలు చేసుకోవాల్సి వస్తుంది. పూల బావి సెంటర్, వెంకాయతోపు, బేల్దారి పాళెం వాసులు ఈ చెత్తను తొలగించ మని పంచాయితీ కార్యనిర్వహణాధి కారి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోక పోవడం బాధాకరం. ప్రజారోగ్యం పట్ల ఇంత నిర్లక్ష్యం పనికిరాదు.

వి.సుదర్శన్ బుచ్చిరెడ్డిపాళెం

నెల్లూరు ముచ్చట్లు

విశ్వకుడు



నెల్లూరు బారాషహీద్ దర్గా వద్ద జరిగిన గంధోత్సవానికి బిందెలలో గంధం తెస్తున్న మైనార్టీ నేత షమ్మి.

వాకాడులో జనార్దన్‌రెడ్డి!

మాజీ ముఖ్యమంత్రి, విశాఖ పట్నం పార్లమెంట్ సభ్యుడు నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి 12వ తేది వాకాడు వచ్చారు. స్వగ్రామంలోనే భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు చేసుకోవడంతోపాటు జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో రాజకీయ సమాలోచనలు జరిపారు. మహిళా మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ కూడా వాకాడులోనే వుండి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు.

ధరలకు అల్లాడిన జనం

నెల్లూరీయులు ఈ యేడాది సంక్రాంతి పండుగను అంతంత మాత్రంగానే చేసుకొన్నారనాలి. ప్రతి వస్తువు ధర విపరీతంగా పెరిగిపోవడంతో పల్లెల్లోనూ సంక్రాంతి కళ పెద్దగా కనపడలేదు. భోగిరోజు మాంసాహారం వండుకొన్నవారు. కనుమ రోజు దాని జోలికి వెళ్లలేదు. గతంలో ఎప్పుడూ లేనంతగా మటన్ కిలో ధర 270 రూపాయలు పలికింది. చికెన్ దీనిలో సగం 135 రూపాయలుగా అమ్మారు. బియ్యం, పప్పు, ఉప్పు, నూనెలు, చివరికి కూరగాయల ధరలు కూడా విపరీతంగా పెరిగిన పోవడంతో సామాన్య, మధ్యతరగతీయులు సంతోషంగా సంక్రాంతిని చేసుకోలేకపోయారు. ఎర్రగడ్డలు కిలో 25 రూపాయలు అమ్ముతుంటే ఎవరైనా ఏం పండుగ చేసుకొంటారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల విషయమే ప్రభుత్వానికి పట్టడం లేదు.

రొట్టెల పండుగకు ఐదు లక్షల మంది!

ఈ యేడాది 7, 8, 9, 10, 11 తేదీల్లో నెల్లూరు బారాషహీద్ దర్గా వద్ద జరిగిన రొట్టెల పండుగకు ఐదు లక్షల మంది పైగా భక్తులు హాజరైనట్లు అధికార యంత్రాంగం అంచనా వేసింది. పండుగ ఒకటి రెండు రోజులు జరిగితే నెల్లూరు స్తంభించి పోయి అబ్బా అనిపించేది. ఐదు రోజులపాటు జరగడంతో పొదలకూరు రోడ్డు వైపు నడిచే ట్రాఫిక్ మినహా నగరంలో ట్రాఫిక్ పెద్దగా నిలబడలేదనాలి. హుండీ ఆదాయం కేవలం ఆరు లక్షలు రావడం బాధాకరం.

స్వంత ఊళ్లలో అగ్రనేతలు!

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లాకు చెందిన వివిధ పార్టీల అగ్రనేతలు తమ స్వగ్రామాలకు తరలివచ్చారు. బిజెపి జాతీయ నేత వెంకయ్యనాయుడు చవటపాళెంకు, మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి వాకాడుకు, నరసారావుపేట ఎమ్పీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి బ్రాహ్మణపల్లికి, బొల్లినేని కృష్ణయ్య మాముదూరుకు విచ్చేయడంతో అనుచరులు వారిని కలవను వెళ్లడంతో ఆ గ్రామాల్లో సందడి నెలకొంది.

అమ్మ ఫర్నిచర్స్
"A House of Life style furnitures"

వందకు వంటింటి సరుకులు!

తన నెల్లూరు పర్యటనలో ప్రజారాజ్యం పార్టీ అధినేత చిరంజీవి చేసిన వంద రూపాయలకు వంటింటి సరుకుల వాగ్దానాన్ని ఆ పార్టీ నేతలు భోగి పండుగ రోజు ప్రయోగాత్మకంగా అమలు చేశారు. ప్రజారాజ్యం పార్టీ జిల్లా కన్వీనర్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, కో కన్వీనర్ వంకి పెంచలయ్య తమ పార్టీ కార్యాలయంలో ఈ సరుకులను ఒక ప్రత్యేక ప్యాక్‌గా చేసి దిగువతరగతి ప్రజలకు అందజేశారు.

బాలకృష్ణకు బారాషహీద్ రొట్టె

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని బారాషాహీద్ దర్గా వద్ద రొట్టె పట్టిన మాజీ మంత్రి తాళ్లపాక రమేష్‌రెడ్డి 12వ తేది హైదరాబాద్‌లో నటుడు బాలకృష్ణను కలసి దాన్ని అందించారు. రొట్టె విశిష్టతను తెలియజేయడంతో బాలకృష్ణ దాన్ని భక్తిభావంతో స్వీకరించారట. త్వరలో నెల్లూరు పర్యటనకు వస్తానని ఈ సందర్భంగా బాలకృష్ణ రమేష్‌రెడ్డి బృందానికి చెప్పినట్లు తెలిసింది.

వార్తల్లో మెగాసాఫ్ట్!

నెల్లూరీయుడు రవి సన్నారెడ్డి స్థాపించిన మెగాసాఫ్ట్ కంపెనీపై ప్రపంచ బ్యాంక్ నాలుగేళ్లపాటు నిషేధం విధించడం చర్చనీయాంశమైంది. మెగాసాఫ్ట్ కంపెనీ నేతృత్వంలో నెల్లూరు - చిత్తూరు జిల్లాల సరిహద్దుల్లోని వరదయ్యపాళెం వద్ద శ్రీ సిటి పేరిట ఆర్థిక మండలి నిర్మాణానికి పూనుకోవడం ప్రపంచ బ్యాంక్ నిషేధం నేపథ్యంలో ఈ సంస్థ పురోగతిపై పలు సందేహాలు తలెత్తుతున్నాయి.

విమానాశ్రయానికి ఇబ్బందులు?

జిల్లాలోని దగదర్తి - దామవరం గ్రామాల మధ్యలో నిర్మింప తలపెట్టిన విమానాశ్రయ పనులకు బ్రేకులు పడేటట్లున్నాయి. ఈ విమానాశ్రయ నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వం మేటాస్ కంపెనీకి అప్పగించింది. సత్యం సంస్థలో ఏర్పడిన సంక్షోభం మూలంగా ఈ పనులు మొదలయ్యి పూర్తవ్వడంపై పలు సందేహాలు తలెత్తుతున్నాయి. కానీ రాష్ట్ర పెట్టుబడుల మంత్రి మోపిదేవి వెంకటరమణ మాత్రం విమానాశ్రయ పనులను మహారాష్ట్ర ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఇద్దామంటున్నారు. విమానాశ్రయ నిర్మాణానికి అంటూ 2073.69 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాల ద్వారా ఆఘమేఘాల మీద సేకరించింది.

ఫిబ్రవరిలో ఫ్లెమింగో ఫెస్టివల్

ఫిబ్రవరి మూడోవారం సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సమాచార మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. 12వ తేది తడ మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ దీనికిగాను సమాచారశాఖ పది లక్షల రూపాయలు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు.

రెవిన్యూ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం

జిల్లా రెవిన్యూ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు 11వ తేది నెల్లూరులో జరిగాయి. అధ్యక్షునిగా వి.జనార్దనరావు, సహ అధ్యక్షునిగా ఎన్.వి.రత్నశేఖర్, ఉపాధ్యక్షులుగా జి.సుశీల, డి.వి.సుధాకర్, కార్యదర్శిగా సి.రవీంద్రబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వై.మధుసూధనరావు, కోశాధికారిగా ఎన్.మస్తానయ్యలను ఎన్నుకొన్నారు. కార్యవర్గ సభ్యులుగా ఐ.మాధవరావు, కె.నీలకంఠారెడ్డి, కె.సి.హెచ్ అనిల్‌కుమార్ యాదవ్, వి.సుబ్రహ్మణ్యం, ఎం.వుల్లయ్య, ఎమ్డీ గయాజుద్దీన్, సి.హెచ్.చెంచయ్య, రాష్ట్ర కౌన్సిలర్లుగా టి.సుబ్బయ్య, ఎం.ఖాదర్‌బాషాలను ఎన్నుకొన్నారు. ఈ ఎన్నికలకు బి.వెంకటేశ్వర్లు, కె.కృష్ణన్న ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. రెవిన్యూ వుద్యోగుల్లో ఓ వర్గం ఈ ఎన్నికలను బహిష్కరించింది.

తాటాకు పది రూపాయలు!

భోగి పండుగ వచ్చిందంటే తాటాకుకు ఎంత గిరాకీనో చెప్పనవసరం లేదు. నెల్లూరు నగరంలో భోగిమంటలు వేయను ఒక్కో తాటాకును పది రూపాయలకు ఔత్సాహికులు కొనక తప్పలేదు.

హెడ్‌కానిస్టేబుళ్లకు పదోన్నతి!

జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్లలో హెడ్‌కానిస్టేబుళ్లుగా పనిచేస్తుండిన 11 మందికి ఎఎస్‌ఐలుగా పదోన్నతిని ఇచ్చారు. ఈ మేరకు ఎస్పీ మల్లారెడ్డి 12వ తేది ఉత్తర్వులు జారీచేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నెల్లూరు పాత పెన్నాబ్రిడ్జిపై 13వ తేది ఆటోను బస్సు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వెంకటేశ్వరపురం వాటర్ ట్యాంకు ప్రాంతానికి చెందిన రషీద్ ఆటో నడుపుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

పోలీసుల అదుపులో జేబుదొంగలు

నెల్లూరు నగరంలో మహిళల హ్యాండ్ బ్యాగులు, పురుషుల జేబులను చాకచక్యంగా కత్తిరించే ఓ ముఠాను పోలీసులు అదుపులోనికి తీసుకొన్నారు. ఆరుగురు సభ్యులుగల ఈ ముఠాది కడపజిల్లా. నెల్లూరు ఆర్టీసి, ఆత్మకూరు బస్టాండ్, ట్రంకురోడ్డు ప్రాంతాల్లో వీరు దొంగతనాలు చేసేవారు.

18 నుంచి నంది నాటకోత్సవాలు

రాష్ట్ర సాంస్కృతిక శాఖ నేతృత్వంలో నంది నాటకోత్సవాలు ఈ నెల 18వ తేది నుంచి 24వ తేది వరకు కస్తూరిబా కళాక్షేత్రంలో జరుగనున్నాయి. నాటకోత్సవాలను పురస్కరించుకొని 26 లక్షలు వెచ్చించి కస్తూరిబా కళాక్షేత్రాన్ని ఆధునీకరించారు.

మరణం

నెల్లూరు నగరంలో మాధవయ్య ఫర్నిచర్స్ స్థాపకుడు స్వర్గీయ పసుపులేటి మాధవయ్య సతీమణి రుక్మిణమ్మ(85), 11వ తేది మరణించారు. ఈమెకు ఐదుగురు కుమారులు. ముగ్గురు కుమార్తెలు. వీరి కుటుంబానికి మా సానుభూతి.

సాక్షికి ఎబిసి షాక్

16వ పేజీ కొరవ

ఇస్తుంది. సాక్షి పత్రిక పెట్టి తొమ్మిది నెలలయ్యింది. అందువల్ల ఈ జనవరి నెలలో తమకు సర్టిఫికేట్ ఇమ్మని అభ్యర్థన పంపారు. అయితే ఆ సంస్థ యాజమాన్యం, కొత్త పత్రికకు అంత తొందర ఏమి వుంది, జూన్ నెలలో పరిశీలిస్తామని సున్నితంగా చెప్పి, వాయిదా వేసిందట. వారి నుంచి ఆ సమాధానం విని, సాక్షి యాజమాన్యానికి మూర్ఛ వచ్చినంత పనౌతున్నదిప్పుడు. మరొక ఆరునెలల పాటు, రోజూ 13లక్షల కాపీలు, ఇదే స్థాయిలో రంగులలో ముద్రించి పంపడం అంటే, మాటలతో అయ్యే పని కాదు. వందలాది కోట్లు క్రుమ్మరించాలి. ఇప్పుడున్నది తమ స్వంత ప్రభుత్వం కాబట్టి, రాజశేఖరరెడ్డి ప్రభుత్వ ప్రకటనలను పెద్ద ఎత్తున ఇచ్చి, కొంతలో కొంత నష్టం పూడుస్తున్నాడు. కానీ ఎన్నికల కోడ్ అమలులోకి వస్తే అది వీలు కాదు. ఎన్నికల తర్వాత తమ ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి వస్తే ఫర్వాలేదు. కానీ పొరపాటున అధికారం చేజారితే పరిస్థితి ఏమిటి? ఇప్పటివరకు ముఖ్యమంత్రి దగ్గర పనులున్న కార్పొరేట్ కంపెనీలు, కాంట్రాక్టర్లు, ఎస్ఇజడ్, పోర్టు వంటి వాటి పేరిట భూములు తీసుకొనేవారు, గ్రానైట్ గని యజమానులు సాక్షిలో కోట్లాది రూపాయలు పెట్టుబడి పెడుతున్నారు. ఎన్నికలు దగ్గరకు వచ్చిన తర్వాత ఆ మార్గంలో ధన సేకరణ కూడా జరిగే పని కాదు. ఇప్పటికే, చీమకుర్తి బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ గనులు తీసుకొన్న రాఘవరెడ్డి వంటి వారు ఆర్థిక మాంద్యం వల్ల తమ వ్యాపారం జరగడం లేదు కాబట్టి, నెల నెలా మామూళ్లు ఇవ్వలేమని చేతులెత్తేశారట. ఎన్నికల నోటిఫికేషన్ అమలులోకి వచ్చిన తర్వాత అందరూ అదే మాట చెప్తారు. ఈ పరిస్థితులలో రోజుకు కోటి యాభై లక్షల రూపాయల స్వంత డబ్బు పెట్టాలంటే, వైఎస్ జగన్‌కు మనసు విలవిలలాడి పోతున్నది. జూన్ నెల వరకు ఆ భారం మోయడం అంటే, ఆచరణలో అసాధ్యం క్రింద లెక్క

అందువల్లనే ఆయన ఖర్చు తగ్గించుకొనే మార్గాలు వెతుకుతున్నారు. పేజీల సంఖ్యను నాలుగోవంతు తగ్గించి వేశారు. పత్రిక ప్రారంభ సమయంలో ఈనాడు, ఆంధ్రజ్యోతిలను దెబ్బ కొట్టడానికి, వాటిలో పనిచేసే విలేఖరులకు రెట్టింపు, మూడింతలు జీతాలు ఆశ చూపి తమ పత్రికలో చేర్చుకొన్నారు. ఇప్పుడు అంతంత జీతాలివ్వాలంటే మనసు ఒప్పుకోవడం లేదు. అధిక జీతాలున్న విలేఖరులను ఏదో ఒక నెపం చూపి, ఉద్యోగం నుంచి తీసి వేస్తున్నారు. ఎంతచేసినా, రోజూ 13లక్షల కాపీలు ముద్రించాలంటే, భారం క్రిందే లెక్క అట్లని కాపీల సంఖ్య తగ్గిస్తే, ఎబిసి సర్టిఫికేట్ రాదు. అది రాకుంటే, ప్రకటనలు రావు. ప్రకటనలు రాకుంటే, నష్టాలు పూడవు. ఇదంతా ఒక విష వలయం వలె కనిపిస్తుండడంతో చీకాకు పడి పోతున్నాడు జగన్. ఈనాడు కంటే అధిక సర్క్యులేషన్ స్థాయికి తన పత్రికను తీసుకవెళ్లి, రామోజీరావును దెబ్బ తీయాలన్నది జగన్ శపథం. అది నెరవేరే సూచన కనిపించడం లేదిప్పుడు.

సాక్షిని ఇన్ని రకాలుగా ముప్పతిప్పలు పెట్టి, ముప్పు తెచ్చిపెడుతున్న ఎబిసి సంస్థకు అధ్యక్షుడు ఈనాడు రామోజీరావు కుమారుడైన కిరణ్ కావడం గమనార్హం. కిరణ్ అధ్యక్షుడైనంత మాత్రాన, వారికి పోటీ వచ్చే పత్రికకు సర్టిఫికేట్ ఇవ్వకుండా అడ్డుకోవడం ఎబిసిలో జరగని పని. కానీ జూన్ నెల వరకు వాయిదా అనే నిర్ణయం వెనుక ఆయన ప్రమేయం వుందని సాక్షి జగన్ అనుమానం. కానీ ఏమీ చేయలేని పరిస్థితి. పత్రికారంగంలోకి ఎందుకొచ్చానురా భగవంతుడా అని మధనపడుతున్నాడు జగన్ ఇప్పుడు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకొని లాభమేమి?

బంగారం స్పెషల్ ఆఫర్
BIS 916 హాల్‌మార్క్
బంగారు ఆభరణములపై
సవరకు రూ.400/- తగ్గింపు.
గ్రాముకు రూ.50/- తగ్గింపు.
డైమండ్స్ పై 10% తగ్గింపు.
గోల్డ్ ప్యాలెస్
హోటల్ శివం ఎదురుగా,
జిల్లా పరిషత్ ఆఫీసు సెంటర్,
ఆచారివీధి, నెల్లూరు.
ఫోన్: 2331133, 2327611

కుమ్ములాటలతో కూలిపోతున్న కాంగ్రెస్!

జిల్లా కాంగ్రెస్‌లో సీట్ల కుమ్ములాట తారాస్థాయికి చేరుకొంటున్నది. దాదాపుగా అందరు ఎమ్మెల్యేలు తమకు సీటు వస్తుందో రాదో, వచ్చినా తాము కోరుకొన్న 'చోట వస్తుందో రాదో అన్న సంశయంతో మథనపడి పోతున్నారు. నెల్లూరుజిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో ఒక సమీక్షా సమావేశం జరుపుతానని మూడు నెలల క్రితం చెప్పాడు ముఖ్యమంత్రి వైఎస్. కానీ వారి ధోరణి చూసిన ఆయన ఎప్పటి కప్పుడు దాన్ని వాయిదా వేస్తున్నాడు. సమావేశం జరిపితే జుట్లు జుట్లు పట్టుకొని కుమ్ములాడుకొంటారని భయం.

ఆనం వివేకానందరెడ్డి, నెలవల సుబ్రహ్మణ్యం, పట్రా ప్రకాశరావు, కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డిలకు టిక్కెట్లు రావన్న అభిప్రాయం ఇప్పటికీ సజీవంగానే వుంది. గెలవగలమన్న హామీ లేని వారికి టిక్కెట్లు ఇచ్చే ప్రశ్న లేదని పదే పదే చెప్తున్న ముఖ్యమంత్రి, ఆ జాబితాలో ఈ నలుగురినీ చేర్చి వున్నా దని చెప్తున్నారు. అయితే ఒక్క పట్రా ప్రకాశరావు తప్ప తతిమా ముగ్గురూ ముఖ్యమంత్రి తమకు అన్యాయం చేయ దన్న ధీమాతో కనపడుతున్నారు. లోలో పల అనుమానం గిలిపెడుతున్నా బయ టకు మాత్రం టిక్కెట్ మాదే అని గట్టిగా చెప్తున్నారు.

నెల్లూరు టౌన్‌లో పోటీ చేయడా నికి ఆనం వివేకానందరెడ్డి ఎంత మాత్రం ఇష్టపడడం లేదు. ఇక్కడ పోటీ అంటే డిపాజిట్ కూడా దక్కుతుందన్న గ్యారంటీ లేకపోవడమే అందుకు కారణం. కానీ ఆ మాట బయటకు చెప్పడానికి అహంకారం అడ్డు వస్తు న్నది. జిల్లాలో ఒక బిసి అభ్యర్థికి అవకా శం ఇవ్వాలని పిసిసి అధ్యక్షుడు పట్టు బడుతున్నాడు కాబట్టి, నెల్లూరు టౌన్‌ను బిసిలకు కేటాయించి తనకు రూరల్ ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరాలని సన్నాహాలు చేసుకొంటున్నాడాయన. ఆయన కోరుకొనే ఏర్పాటు జరగా లంటే, సర్వేపల్లి నియోజకవర్గం ఆనం రామనారాయణరెడ్డికి కేటాయించాలి. దానికి అక్కడి ఎమ్మెల్యే ఆదాల ప్రభా కరరెడ్డి సుతరామూ ఒప్పుకొనే పరిస్థితి లేదు. తనకు సర్వేపల్లి తప్ప ఇంకెక్కడ ఇచ్చినా అసలు పోటీ నుంచే తప్పు కొంటానని బాహాటంగానే చెప్తున్నాడు. ఆదాల ప్రభాకరరెడ్డికి ఆనం సోదరుల కంటే అధిక స్థానాలలో బంధు బలగం, అనుచరగణం వుంది. ఆయన మనసు కష్టపెడితే ఆ అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ గోవిందా కొడుతుంది. అంత సాహసం ముఖ్యమంత్రి చేస్తా దని భావించలేము. కానీ రామనారా

> నేతల మధ్య ఒద్దిక కుదిరితే తప్ప ఈసారి ఆయా నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఎన్నికల బండి సాఫీగా నడిచే సూచన కనిపించడం లేదు.

యణరెడ్డి మాత్రం సర్వేపల్లి నాకు కాకుండా ఎట్లా పోతుందని సవాలు చేస్తున్నాడు.

ఆత్మకూరులో పోటీ చేయాలని జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి మహా కుతుహలంగా వున్నాడు. కానీ అది ఆనం రామనారాయణరెడ్డికి ఎంత మాత్రం ఇష్టం లేదు. జిప ఛైర్మన్‌గానే తమ మాట వినడం లేదని, ఇక ఎమ్మెల్యే చేస్తే తమ పెత్తనానికే ప్రమాదకారి అవు తాడని వారి భయం. గోవర్ధన్‌రెడ్డిని రంగం నుంచి తప్పించడానికి ఆత్మ కూరు డాక్టర్ ఆదిశేషయ్యను బిసి అభ్యర్థిగా తెర మీదకు తెస్తున్నాడు రామనారాయణ. ఆయనకు టిక్కెట్ ఇస్తే, ఎన్నికల బాధ్యత తాను తీసుకొం టానని ముఖ్యమంత్రికి చెప్పదోతున్నా దట. మరొకప్రక్క ఎందుకైనా మంచి దని మెట్టుకూరు ధనుంజయరెడ్డి అనే కుబేరుడిని, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య సోదరుడి సతీమణిని కూడా ముగ్గులోకి దించుతున్నాడు. ఎట్టి పరిస్థితులలోనూ గోవర్ధన్‌రెడ్డికి టిక్కెట్ రాకుండా అడ్డుకోవాలన్నది ఆయన ఆరాటం.

ఇది గ్రహించిన గోవర్ధన్‌రెడ్డి నేదురుమల్లి జనార్దనరెడ్డి శరణు వేడు తున్నారు. నెల్లూరు లోక్‌సభ నుంచి పోటీ చేస్తున్న జనార్దనరెడ్డికి తన నియోజకవర్గంలోకి వచ్చే ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికలో సహజంగానే ప్రాధాన్యత వుంటుంది. దాన్ని వాడు కొని రామనారాయణరెడ్డి ఆటంకం తొలగించుకోవాలన్నది గోవర్ధనరెడ్డి ప్రయత్నం. ఇది తెలిసినప్పటి నుంచి ఆయన మీద కారాలు మిరియాలు నూరుతున్నాడట రామనారాయణ.

సూళ్లూరుపేటలో నెలవల సుబ్ర హ్మణ్యంకు టిక్కెట్ ఇవ్వడానికి లేదని, నియోజకవర్గంలోని రెడ్డి కులస్తుల చేత చెప్పించే ప్రయత్నం ఒకటి జోరుగా జరుగుతున్నది. సుబ్రహ్మణ్యానికి టిక్కెట్ ఇస్తే, తాము పని చేయమని ప్రచారం చేస్తున్నారు వారు. మాజీ ఎమ్మెల్యే పసల పెంచలయ్య ఈ సమీకరణాలకు కేంద్ర బిందువు కావడం గమనార్హం.

కావలి మీద తమ పట్టు ఎంత మాత్రం సడలించడం లేదు, మాగుంట పార్వతమ్మ. తనకు టిక్కెట్ ఇవ్వకుంటే ఒప్పుకొనేది లేదని భీష్మించుకొని వున్నా రామె. అదేస్థాయిలో కాటంరెడ్డి విష్ణు వర్ధన్‌రెడ్డి కూడా పట్టుదల చూపుతు న్నాడు. ఉదయగిరి మీద మేకపాటి శేఖరరెడ్డికి పూర్తి నమ్మకం కల్గుతున్నట్లు లేదు. తనకు ఆత్మకూరు ఇస్తే

కొరవ 14వ పేజీలో

యుద్ధానికి ముందే సిద్ధం!

గతవారం జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబు వారుడు ఎనిమిది అసెంబ్లీ స్థానాలలో అభ్యర్థులను ప్రకటించాడు. ఎన్నికలకు మూడు నెలల ముందుగా జిల్లాలో తెలుగుదేశం అభ్యర్థుల ఖరారు జరగడం రాష్ట్రంలోనే కొత్త ప్రయోగం.

అభ్యర్థుల ఎంపికలో అందరి కంటే ముందు మిగిలాడు చంద్రబాబు. గత వారం నెల్లూరుజిల్లా పర్యటనకు వచ్చిన ఆయన, ఎనిమిది స్థానాలకు సూచన ప్రాయంగా అభ్యర్థుల నిర్ణ యం చెప్పి వెళ్లాడు. వెంకటగిరి, గూడూరు మాత్రమే పెండింగ్‌లో వున్నాయి. సర్వేపల్లి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, నెల్లూరు టౌన్ తాళ్లపాక రమేష్‌రెడ్డి, నెల్లూరు రూరల్ సిపిఎం, కోవూరు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, కావలి బీదా మస్తానరావు, ఆత్మకూరు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, ఉదయగిరి కంభం విజయరామిరెడ్డి పేర్లను చెప్పే శాడు చంద్రబాబు. ఎన్నికలకు మూడు నెలల ముందుగా అభ్యర్థుల నిర్ణయం జరగడం మన రాష్ట్రంలో ఒక కొత్త ప్రయోగం. కాంగ్రెస్‌ను ఢీకొనడం ఈ సారి చాలా కష్టమైన విషయం కాబట్టి, తన పార్టీ అభ్యర్థులకు అందుకు కావ ల్సిన స్పష్టత, సావకాశం ఇవ్వడం అవ సరమని భావించినట్లున్నారు.

టిఆర్ఎస్, సిపిఎం, సిపిఐలతో కలిసిన మహాకూటమి వల్ల తెలుగు దేశం మళ్లీ అధికారంలోకి వస్తుందన్న నమ్మకం ఆ పార్టీ కార్యకర్తలలో బాగా పెరుగుతున్నది. నీరసంగా, నిర్వీర్యంగా వుండిన వారంతా ఒక్కసారి వెయ్యేను గుల బలం వచ్చిన వారి వలె సంతోష పడుతున్నారు. మహాకూటమి వారి నైతికస్థైర్యాన్ని అనూహితంగా పెం చింది. దానికి తగినట్లు, అభ్యర్థుల ఎంపిక సాఫీగా జరిగిపోవడం మరింత అనుకూల పరిణామం. కాంగ్రెస్, ప్రజా రాజ్యం అభ్యర్థుల కంటే కనీసం రెండు నెలల ముందుగా గ్రామాలకు వెళ్లి, ఎన్నికల యంత్రాంగాన్ని నిర్మించుకొనే అవకాశం లభించింది వారికి. నామి నేషన్ వరకు ఎవరు అభ్యర్థో తెలియక, నామినేషన్ తర్వాత ఇటు ప్రచారానికి, అటు అలుకపానుపు ఎక్కిన వారిని బుజ్జగించడానికి సమయం చాలక ఇబ్బంది పడే పరిస్థితి తప్పడం కంటే, రాజకీయాలలో సానుకూలత వేరొకటి వుండదు.

మహాకూటమిలోని సిపిఎం కూడా తాము పోటీ చేయబోయే నియో జకవర్గం మీద ఒక నిర్ణయానికి వచ్చి నట్లే లెక్క. నెల్లూరురూరల్ నుంచి అభ్య ర్థిని నిలపాలని భావిస్తున్నారు వారు. గూడూరుకు పొమ్మని సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి బ్రతిమలాడుతున్నా, విన్పించుకొనే సూచనలు లేవు. నెల్లూరు రూరల్ పరిధిలో సిపిఎం బలం కలిగిన గ్రామాలు పదికిపైన వుండడం, నెల్లూరు మునిసిపల్ పరిధిలోని నాలుగు వార్డు లలో ఆ పార్టీ కార్పొరేటర్లు వుండడం అందుకు కారణం. గూడూరులో వారికి కనీసపాటి కార్యకర్తల బలం కూడా లేదు. పూర్తిగా తెలుగుదేశం మీద ఆధారపడాలి. అంత రిస్క్ చేయడం కంటే, తమకు స్వంత బలం వున్న రూరల్ స్థానంలోనే పోటీకి దిగడం సమంజసమని సిపిఎం భావిస్తున్నది.

నెల్లూరులో నాజ్ డైమండ్స్ ప్రదర్శన!

నమ్మకమైన, నాణ్యమైన బంగా రాన్ని అందించడంలో న్యూ ఆంధ్రా జ్యూయలరీ నగర ప్రజల ఆదరాభిమా నాలను చూరగొన్న సంగతి తెలిసిందే. కస్టమర్ల నమ్మకంతోపాటు నాణ్యతా ప్రమాణాలకు గుర్తుగా 2007 సంవత్స రంలో ఇండియన్ అచీవర్స్ అవార్డును, 2008 సంవత్సరంలో ఇంటర్నేషనల్ అచీవర్స్ అవార్డును, న్యూఢిల్లీ, థాయ్ లాండ్‌లలో జరిగిన కార్యక్రమంలో



వజ్రాభరణాలతో నాజ్ అధినేత లలిత్‌జైన్.

> గత 27 సంవత్సరాలుగా జిల్లా ప్రజల ఆదరాభిమానాలు పొందిన న్యూ ఆంధ్రా జ్యూయలరీ అనుబంధ విభాగమైన నాజ్ డైమండ్స్ ప్రదర్శనను 17, 18, 19 తేదీల్లో కె.ఆర్.ఆర్.ఎం మహాల్‌లో ఏర్పాటు చేసింది.

గత 27 సంవత్సరాలుగా బంగారు, వజ్రాభరణాలను అందిస్తున్న నాజ్ పొందింది. ఎప్పటికప్పుడు నవ్యత, నాణ్యతలకు ప్రాధాన్యమిస్తున్న నాజ్ అధినేత లలిత్‌జైన్ ఆయన అర్ధాంగి అనితాజైన్ సహకారంతో మరింతగా వ్యాపారాన్ని విస్తరించారు. ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ పొందిన ఆమె దేశంలో పేరెన్నికగన్న ఇండియన్ డైమండ్ ఇనిస్టిట్యూట్‌లో జమాలజిస్ట్‌గా శిక్షణ పొంది 2000 సంవత్సరంలో న్యూ ఆంధ్రా జ్యూయలరీ డైరక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆనాటి నుంచి నగరవాసులకు దోషంలేని, 100 శాతం నాణ్యత గల వజ్రాలను డైమండ్ ట్రేడింగ్ కంపెనీ నుంచి దిగుమతి చేసు కొని అందిస్తున్నారు. కట్స్, కలర్, క్లారిటీ, క్యారెట్, క్రెడిబిలిటీతో వజ్రా లను అందించడమేకాక బెల్జియంలోని ఇంటర్నేషనల్ జమలాజికల్ ఇనిస్టి ట్యూట్ సర్టిఫికేట్‌ను ఇస్తున్నారు.

నగర ప్రజలకు, బంగారు వజ్రా భరణాల ప్రియులకు డైమండ్స్ ఎగ్జిబి షన్ ఏర్పాటుచేసి గత కొన్ని సంవత్స రాలుగా విఖ్యాత మోడల్స్‌ను పరి చయం చేస్తున్నారు. దీనిలో భాగంగానే జనవరి 17 నుంచి 19వ తేది వరకు మూడు రోజులపాటు డిఆర్ ఉత్తమలో



అనితాజైన్,
వజ్రాభరణాల డిజైనింగ్ నిపుణురాలు.

నాజ్ డైమండ్స్, ఏన్సియంట్ జ్యూయలరీ ఎగ్జిబిషన్ – 2009ను నిర్వహిస్తున్నారు.

కొరవ 14వ పేజీలో

నీరు గారిన జిల్లా నీటియాజమాన్య సంస్థ!

"బంజరు భూములతో పాటు పేద, బడుగు బలహీనవర్గాల వారికి ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్, సిజెఎఫ్ఎస్ భూములకు సాగునీటి వసతి కల్పించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన జిల్లా నీటియాజమాన్య సంస్థ ఈ పని చేయడంలో పూర్తిగా విఫలమయ్యింది."

బంజరు భూములను సాగులోకి తీసుకురావాలన్న ప్రభుత్వలక్ష్యం నెర వేరకుండా పోతోంది. బంజరు భూము లతోపాటు పేద, బడుగు, బలహీన వర్గాల వారికి పంపిణీ చేసిన అసైన్డ్ భూములు, సిజెఎఫ్ఎస్ భూములకు సాగునీటి వసతి కల్పించాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రప్రభుత్వం ఇందిర ప్రభ, సమగ్ర భూమి అభివృద్ధి పథకం, మైక్రో ఇరిగేషన్ పథకాలను ప్రవేశ పెట్టింది. పై పథకాలను అమలు చేసే బాధ్యతను గ్రామీణాభివృద్ధిశాఖకు అప్ప గించింది.

ఎక్కువ విస్తీర్ణం సాగులోకి తేవాలనే లక్ష్యంతో ప్రభుత్వం రైతులకు ఆంధ్ర ప్రదేశ్ సూక్ష్మసాగునీటి పథకాన్ని రూపొందించింది. ఈ పథకం ద్వారా బీడు భూములను సాగులోకి తీసు కొచ్చేందుకు అనేక రాయితీలు కల్పి స్తున్నది. జిల్లాలో పండే ముఖ్యమైన పంటలకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో సూక్ష్మసాగునీటి పథకం ద్వారా బిందు, తుంపర్ల సేద్యం వంటి ఆధునిక పద్ధతులను ఉపయో గిస్తుంది.

వీటి ఫలితాలను రైతులకు తెలియజేసి వాటిపై శిక్షణ ఇచ్చి రైతు లకు 90శాతం వరకు సబ్సిడీ ద్వారా బిందు సేద్య పరికరాలను అందిం చారు. సబ్సిడీపై రైతులకు అందించిన పరికరాలు నాసిరకంగా వుండడంతో అనతికాలంలోనే ఇవి మరమ్మత్తులకు గురైనాయి. పరికరాలను సరఫరా చేసే కంపెనీలతో అధికారులు కుమ్మక్కై కమీషన్లు తీసుకొంటున్నారు. అలాగే బీడు భూములలో వున్న చెట్లను, పొదలను తొలగించేందుకు కూలీలనే వినియోగించాలన్న ప్రభుత్వ నిబంధన వుంది. కాని అధికారులు యంత్రాలను వినియోగించి చెట్లను, ముళ్లపొదలను తొలగింపచేశారు. గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి ప్రతి సంవత్సరం కోట్ల రూపా యల నిధులు విడుదలవుతున్నా ఇవి లబ్దిదారులకు అందకుండా పోతు న్నాయి.

జిల్లాలోని 163 బ్లాకుల్లో 10,950 ఎకరాలను బాగు చేసినట్లు అధికారులు లెక్కలు చూపుతున్నారు. మరో 7,500 ఎకరాలు వివిధ దశ లలో వున్నట్లు రికార్డులు పేర్కొంటు న్నాయి. 1832.41 లక్షలతో 43,237 హెక్టార్ల బంజరు భూమి అభివృద్ధి చేయాలన్నది లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటివరకు 41,595 హెక్టార్ల భూమిని, 1692.33 లక్షలు ఖర్చు చేసి అభివృద్ధి చేశామంటున్నారు. ఆర్.ఐ.డి.ఎఫ్. ఫేస్ 5 నుంచి 10 వరకు విడుదల చేసిన 21.60 లక్షల రూపాయల నిధులతో 72 వాటర్ షెడ్ల నిర్మాణపనులు జరుగు తున్నాయి. వాటర్‌షెడ్ల నిర్మాణంలో కూడా అధికశాతం నిధులు చేతులు మారాయి.

జిల్లాలో అమలుచేస్తున్న ఇందిర ప్రభ పథకానికి నాబార్డు ఎక్కువ శాతం నిధులు సమకూర్చుతుంది. బంజరు భూముల అభివృద్ధి, మైక్రో ఇరిగేషన్ పథకం కోసం మండల పరిషత్ నుంచి జిల్లా నీటి యాజమాన్య సంస్థకు ప్రతి పాదనలు వస్తాయి. ఈ పథకం అమ లుకు మండలస్థాయిలో టెక్నికల్ అసి స్టెంట్లు పెత్తనం చెలాయిస్తున్నారు. యంత్రాల చేత పనులు చేయించి కూలీల చేత చేయించినట్లు ఎం.బుక్ లలో నమోదుచేసి నిధులు స్వాహా చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు ఇందిరప్రభ పథకాలపై పూర్తి స్థాయి అవగాహన కల్పించడంలో అధి కార యంత్రాంగం విఫలం చెందింది. దీంతో రైతుల అమాయకత్వం ఆసరా చేసుకొని క్రిందిస్థాయి సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు.

మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా చేపట్టే బిందు సేద్యానికి నిధుల కొరత లేదు. బిందు సేద్యం పరికరాలపై 50 శాతం, డ్రిప్ సాగు పరికరాలపై 70 శాతం సబ్సిడీ అందజేస్తుంది ప్రభుత్వం. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బిసిలకైతే సం బంధిత కార్పొరేషన్లు డ్రిప్ పరికరాలకు 30శాతం నిధులు మంజూరు చేస్తు న్నాయి. ఇతరులైతే స్వంతంగా భరిం చాల్సి వుంటుంది. మైక్రోఇరిగేషన్ పథ కం అమలులో కూడా ఇంజినీరింగ్ విభాగం అధికారులు బాగానే చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో చేపడు తున్న పథకాలపై జిల్లా వున్నతాధి కారులు గాని, పాలకులు గాని దృష్టి సారించకపోవడం విశేషం.

గ్రామీణాభివృద్ధిశాఖ నుంచి ఈ సంస్థకు ప్రతి సంవత్సరం ఎన్ని కోట్ల రూపాయల నిధులు విడుదలవు తున్నాయి? ఈ నిధులలో ఎంతమేరకు ఖర్చు చేస్తున్నారు? లబ్దిదారులకు అందించే పథకాలు ఏమిటి? అన్న దానిపై పరిశీలన చేసేవారు, పర్యవేక్షణ చేసేవారు లేరంటే ఆశ్చర్యపోవాల్సిందే. అధికారుల పర్యవేక్షణ లోపించడం కారణంగా మండలస్థాయిలో పనిచేసే టెక్నికల్ అసిస్టెంట్లు, జిల్లా కార్యాల యంలో పనిచేసే సిబ్బంది ఇష్టానుసా రంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిధుల్ని వాటాలుగా పంచుకొంటున్నారు.

నీటియాజమాన్య సంస్థకు జాతీయ ఉపాధిహామీ పథకం అమలు కూడా ప్రభుత్వం అప్పగించింది. తాలుత అప్పగించిన పథకాల అమలు లోనే అనేక అవినీతి, అక్రమాలు చోటు చేసుకోగా కొత్తగా అప్పగించిన ఉపాధి హామీ పథకం అమలు చేసే క్రమంలో మరిన్ని అవినీతి, అక్రమాలు బహిరం గంగా జరుగుతున్నాయి. ఉపాధిహామీ పథకం కారణంగా ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్ర ఇందిరప్రభ పథకాలపై దృష్టి సారించలేక పోతున్నాడు. ఉపాధి హామీ పథకం వర్యవేక్షణకే అధిక సమ యం కేటాయించడం వలన ఇందిర ప్రభ, మైక్రోఇరిగేషన్ పథకాలు ప్రక్క దారి పట్టాయి. జిల్లాలోని అన్ని శాఖ లలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ తర్వాత ఎక్కువ శాతం నిధులు జిల్లా నీటియాజమాన్యసంస్థకు ప్రభుత్వ విడు దల చేస్తుంది. సంక్షేమ కార్యక్రమాల కోసం కేటాయిస్తున్న నిధులను రైతు లకు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఇందిర ప్రభ, మైక్రో ఇరిగేషన్ పథకాలమం జూరు, అమలు చేయడంలోనే ఈ శాఖ అధికారులు, సిబ్బంది భారీస్థాయిలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతుంటే అదనపు బాధ్యతగా ఉపాధి హామీ పథ కాన్ని అప్పగించింది ప్రభుత్వం. దీంతో ఉపాధి హామీ పథకం నిధులను కూడా స్వాహా చేయడం మొదలు పెట్టారు.

జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న ఇందిరప్రభ, మైక్రోఇరిగేషన్, జాతీయ ఉపాధిహామీ పథకాలకు కేటాయిస్తున్న నిధులు, ఖర్చుచేస్తున్న నిధులు రైతులకు వర్తింప చేసిన పథకాలపై ప్రభుత్వం పూర్తిస్థాయి పరిశీలన చేయాల్సినవసరం వుంది.



నెల్లూరులోని నీటియాజమాన్య సంస్థ కార్యాలయం.


అభివృద్ధికి నోచుకోని బీడు భూములు.

చందాదారులకు మనవి

- చందా పంపించేటప్పుడు తమ చందా నెంబరు, పూర్తి పేరు, చిరు నామా తెలియపరచండి.
- 'జమీన్‌రైతు' చందాదార్లు తమ చందాను ఎం.ఓ/డి.డి రూపంలో మాత్రమే పంపగలరు. చిల్లులు స్వీకరించబడవు.
- మీ చందా నెంబరు, చందా ఏ తేదికి అయిపోతుందో, అడ్రసు రేవరు మీదనే ముద్రించి వుం టుంది. సకాలంలో చందా చెల్లిం చవలసినదిగా కోరుతున్నాము.

జీవిత చందా రూ.1000/-

సంవత్సర చందా

స్వదేశంలో రూ.200/-
విదేశాలకు రూ.1000/-

జమీన్‌రైతు
పాగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 0861 - 2327354
సెల్: 98489 66190

తిరగబడిన రైతులు

కష్టపడి సాగుచేసుకొని పంట కోతకు వస్తున్న దశలో ఆ భూముల్లో పాఠశాల ఏర్పాటు చేయాలని అధికారులు, వారికి వెన్నుదన్నుగా పోలీసులు రావడంతో రైతులు ఆగ్రహించి తిరగబడిన సంఘటన వెంకటగిరి మండలం బునపాళెం గ్రామంలో చోటుచేసుకొంది. వెంకటగిరి పట్టణంలోని ఒక ప్రైవేట్ భవనంలో కస్తూరిబా గాంధీ పాఠశాల నడుస్తున్నది. బాలికల కోసం ప్రత్యేకంగా ఈ స్కూలును తాత్కాలికంగా ఇక్కడ ఏర్పాటుచేశారు. శాశ్వత భవనాలను ఏర్పాటు చేసుకొనేందుకు ప్రభుత్వం 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది. బునపాళెంలో వీటిని నిర్మించేందుకు అధికారులు స్థలం కేటాయించారు. ఇక్కడే వివాదానికి తెరలేచింది. గ్రామస్తులు

సాగుభూమి ఇవ్వనున్నారు

తారవ 14వ పేజీలో



చిరంజీవి ముఖ్యమంత్రి కావాలని నెల్లూరు బారాషహీద్ దర్గా వద్ద గల చెరువులో రొట్టె పడుతున్న మేయర్ పులిమి శైలజ.

ఇసుక రవాణా అడ్డుకొన్నారు!

నెరికాలువ చెక్‌డ్యాం సమీపంలోని కాళంగి నదిలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారిని తనయాలి గ్రామస్తులు అడ్డుకొన్నారు. చాలా కాలంగా ఈ ప్రాంతంలో ఇసుక అక్రమ వ్యాపారం జోరుగా సాగుతున్నది. దీని వలన భూగర్భజలాలు అడుగంటిపోయి

తనయాలి గ్రామస్తుల ఆదర్శం

పంపు సెట్లకు నీరు అందని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని అధికార్లకు తెలిసినా వారు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో చివరకు గ్రామస్తులే నడుంబిగించారు. దీనిపై ఇసుకను తరలించుకొని వెళ్తున్న ట్రాక్టర్లు, లారీలను పట్టుకోవడంతో డ్రైవర్లు పారిపోయారు. ఇకపై ఈ అక్రమ రవాణా సాగనివ్వమని, రాత్రి సమయాల్లో కాపలా వుంటామని చెప్పిన గ్రామస్తులు పట్టుకొన్న వాహనాల గురించి అధికార్లకు సమాచారం అందించారు.

ఆత్మకూరులో కామెర్ల విజృంభణ!

ఆత్మకూరు పంచాయితీ పరిధిలోని ప్రజలను కామెర్ల వ్యాధి వణికిస్తున్నది. రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తున్న ఈ వ్యాధి బారిన వందల సంఖ్యలో పడిన ప్రజలు ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. చిన్నారులు, పెద్దలు అనే తేడా లేకుండా అధిక సంఖ్యలో కామెర్లకు గురవుతుండడంతో గ్రామస్తులు భయపడిపోతున్నారు. ఈ వ్యాధి తీవ్రమై ఇరువురు మరణించారు. పేద ప్రజలు ఈ వ్యాధిని నయం చేసుకొనేందుకు డబ్బులు లేక రోజురోజుకు వ్యాధి తీవ్రమవుతుండడంతో వలు ఇక్కట్లు పడుతున్నారు. ఆత్మకూరు పట్టణంలోని మూడు ల్యాబొరేటరీలు ప్రతిరోజు కామెర్ల వ్యాధి బారిన పడి రక్త పరీక్షల కోసం వచ్చే వారితో కిటకిటలాడుతున్నా

కలుషిత నీరు త్రాగడమే కారణమా?

యంటే వ్యాధి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. కూలీనాలీ చేసుకొని కుటుంబాలను పోషించుకొనే వారికి కామెర్లు సోకడంతో పనులకు వెళ్లలేక, చికిత్సకు డబ్బులు లేక, తిండి తినలేక అల్లాడిపోతున్నారు. వీరిపై ఆధారపడిన కుటుంబాలు పస్తులతో వుండాల్సిన స్థితి నెలకొనింది. ఇంతగా ఈ వ్యాధి పట్టణంలో, పంచాయితీ పరిధిలో ప్రబలడానికి కలుషిత నీరే కారణమని తెలుస్తున్నది. పంచాయితీ తరపున సరఫరా అయ్యే నీటిని శుద్ధిచేసే కార్యక్రమం సక్రమంగా జరగకపోవడం, ఓవర్‌హెడ్ ట్యాంకులలో క్లోరినేషన్ చేయకపోవడం, పైపులు లీక్ కావడంతోపాటు ఆహార పదార్థాలు అమ్మే అంగళ్లలో పరిశుభ్రత పాటించకపోవడమే కామెర్లవ్యాధి ప్రబలడానికి కారణమని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మెరుగుపరచాలని కోరుతున్నారు.



తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు బీద రవిచంద్ర జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరు ప్రగతి చారిటీస్‌లోని మానసిక వికలాంగులచేత కేక్ కట్ చేయించి తినిపిస్తున్న తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడు డి.వి.కృష్ణ.



రొట్టెల పండుగ సందర్భంగా నెల్లూరు స్వర్ణవేదిక కళ్యాణ మండపం అధినేతలు రాజాశ్రీనివాసరావు, మల్లికార్జునరావు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానందరెడ్డి.

బెల్టు షాపులపై మహిళల కన్నెర్ర!

వాకాడు మండలంలో విచ్చలవిడిగా వెలుస్తున్న మద్యం బెల్టుషాపులపై మహిళలు కన్నెర్ర చేశారు. మహిళలు ఏకతాటిపై నడిచి బెల్టుషాపులపై సమరభేరి మ్రోగించారు. ఎక్సైజ్ కార్యాలయానికి పెద్ద సంఖ్యలో చేరుకొన్న మహిళలు ధర్నా చేపట్టారు. మండలంలోని ఓడపాళెం, వైట్‌కుప్పం, చింతోట, పూడిరాయదొరువు, మాధవాపురం, మొలగనూరుల్లో విచ్చలవిడిగా మద్యం వ్యాపారులు బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని, దీనివల్ల వచ్చుని సంసారాలు చెల్లాచెదురవుతున్నాయని మహిళలు నిప్పులు చెరిగారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా తెరచి వుంటున్న బెల్టుషాపుల వల్ల గ్రామాల్లో తిరగాలంటేనే మహిళలు భయపడాల్సి

వాకాడు ఎక్సైజ్ కార్యాలయం వద్ద ధర్నా

వస్తున్నదని తెలిపారు. ఇళ్లు, ఒళ్లు గుల్ల చేసుకొంటుండడంతోపాటు భర్తలు పూటుగా తాగివచ్చి ఆడవారిని కొడుతున్నారని దీనికంతటికి కారణం అధికారుల నిర్లక్ష్యమేనని విమర్శించారు. ప్రభుత్వం ఒకవైపు బెల్టుషాపులను నిషేధించామని చెప్తున్నా ఎక్సైజ్ అధికారులు లంచాలకు అలవాటుపడి మద్యం

తారవ 14వ పేజీలో

వింజమూరులో పారిశుద్ధ్యం పాతరే!

కావలి డివిజన్ పరిధిలోని మేజర్ పంచాయితీ అయిన వింజమూరులో పారిశుధ్యం నానాటికీ దిగజారిపోతూంది. రోడ్డుపై ఎక్కడ చూసినా చెత్తాచెదారం పేరుకుపోయి వుండడం, పందుల సంచారంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కుళ్లి కంపుకొడుతున్నా చెత్తను తొలగించకపోవడంతో పందులు చేరి మరింతగా పారిశుధ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. నిత్యం చెత్తను తొలగించాల్సిన పారిశుధ్య సిబ్బంది తూతూ మంత్రంగా పనులు చేస్తుండడంతో మెయిన్ రోడ్డుతోపాటు ప్రధాన కూడళ్లతో చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. శ్రీనివాస్ థియేటర్, దేవతామహల్ సమీపంలోని కాలువలు, పాతూరులోని పాటమ్మ స్థలం వద్ద, నూతన బస్‌స్టేషన్

రోడ్లపై పేరుకొన్న చెత్త, శుభ్రపరచని డ్రైనేజీలు

సమీపమంతా మురికికూపంగా మారింది. వివేకానందకళాశాల, ఆర్‌అండ్‌బి బంగ్లా వద్ద మురికి కాలువలు నిండిపొంగి పొర్లుతున్నాయి. దీనికి తోడు దోమల బాధ ప్రజలను కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది. దోమల నివారణకు వినియోగించాల్సి ఫాగింగ్ మిషన్ మండల పరిషత్ కార్యా

తారవ 14వ పేజీలో



ముత్తుకూరులో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి. ప్రక్కన ఈదూరు రామ్మోహన్‌రెడ్డి, మెట్టా చంద్రశేఖర్‌రెడ్డి తదితరులున్నారు.



నెల్లూరు బారా షహీద్ దర్గాలో పూజలు చేస్తున్న తెలుగుదేశం సర్వాధినేత చంద్రబాబు నాయుడు.

వెంకటగిరిలో అభివృద్ధి బ్రహ్మాండం

వెంకటగిరి నియోజకవర్గానికి ముఖ్యమంత్రిగా జనార్దన్‌రెడ్డి చేసిన అభివృద్ధి కంటే మంత్రిగా తానే ఎక్కువ అభివృద్ధి చేశానని మంత్రి రాజ్యలక్ష్మమ్మ స్పష్టం చేశారు. దగ్గవోలు గ్రామంలో

దగ్గవోలులో రాజ్యలక్ష్మమ్మ వెల్లడి.

1.26 కోట్లతో నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. దీనివల్ల దగ్గవోలు, రేగడిపల్లె, శ్రీరాంపల్లి, కెజి పల్లి, కొత్తనాలపాడు, పాతనాలపాడు, చాపలపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని ఇక్కడి ప్రజలకు విద్యుత్ అంతరాయాలు తీరుతాయన్నారు. రెండు నెలల్లో ఈ విద్యుత్ ఉపకేంద్రాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనిలో పనిగా ప్రతిపక్షాలపై విమర్శలు సంధించారు. కుటుంబసభ్యులకు పదవులు కట్టబెట్టేందుకు క్రొత్తగా పార్టీలు పుట్టుకొస్తున్నాయని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఆమె వివరిస్తూ వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో నిర్లక్ష్యం తగదని కార్యకర్తలకు సూచించారు.

దేముళ్లంటే భయంలేని దొంగలు!

కాగులపాడు రామాలయంలో దొంగతనం

ఇటీవలకాలంలో దేవాలయాల్లో చోరీలు జోరందుకొన్నాయి. భక్తుల కోర్కెలు తీర్చే భగవంతునికే భద్రత కరువైన రోజులివి. నెల్లూరు నగరంలోని వినాయక మందిరాలతోపాటు జిల్లాలోని పలు ఆలయాల్లో దొంగలు పడి విలువైన ఆభరణాలు ఎత్తుకెళ్లిన సంఘటనలు తెలిసిందే. అలాంటిదే బుచ్చిరెడ్డిపాళెంలో జరిగింది. మండలంలోని కాగులపాడులో గల సీతాలక్ష్మణ సమేత రామాలయంలో శనివారం తెల్లవారుజామున దొంగలు పడి 70వేల రూపాయలు విలువచేసే బంగారు, వెండి నగలను దోచుకెళ్లిన విషయం సంచలనం కల్గించింది. ఎప్పటిలాగే పూజాది కార్యక్రమాలను ముగించుకొని రాత్రి ఆలయాన్ని మూసి వెళ్లిన పూజారి రఘురామ శర్మ ఉదయాన్నే తలుపులు వగులగొట్టి ఉండడాన్ని గుర్తించి ఈ విషయాన్ని ఆలయ ధర్మకర్తలకు తెల్పడంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్వామి, అమ్మవార్ల నుదుటన ఉండాల్సిన బంగారు తిరునామాలు, ఉత్సవమూర్తి, శిలాప్రతిమ, అమ్మవారి మెడలోని రెండు తాళిబొట్లు, లక్ష్మణ, సీతారామస్వామి తలలపై వుండే వెండి కిరీటాలు, శఠగోపం, బంగారు పూత వేసిన శ్రీచక్రం చోరీకి గురైనట్లు కనుగొన్నారు. హుండీని వగులగొట్టిన దొంగలు ఆలయంలో వుండే మూడు పంచలోహ విగ్రహాలను తీసుకెళ్లకపోవడం విశేషం. స్థానికుల సహకారంతోనే ఈ దొంగతనం జరిగి వుంటుందని అనుమానిస్తున్న పోలీసులు క్లూస్ టీంను పిలిపించి వేలిముద్రలు సేకరించారు.

నత్తనడకన సోమశిల రక్షణ పనులు

సోమశిల జలాశయం వద్ద వరదల నుంచి రక్షణ కోసం చేపడుతున్న పనులు నత్తనడకన సాగుతున్నాయి. జలాశయం నుంచి దాదాపు ఏడు లక్షల క్యూసెక్కుల నీరు ఎలాంటి ఆటంకాలు లేకుండా పారాల్సి వుండగా 2001 సంవత్సరంలో వచ్చిన వరదతో నాలుగు లక్షల క్యూసెక్కులకే డౌన్‌స్ట్రీమ్ ప్రొటెక్షన్ వలయం, పొర్లుకట్టలు దెబ్బతిని సోమశిల గ్రామంలోకి నీళ్లు వచ్చాయి. దీంతో ప్రభుత్వం 17.95 కోట్ల రూపాయలతో పనులను చేపట్టేందుకు అనుమతి ఇచ్చింది. అప్పుడు టెండర్లు దక్కించుకొన్న సంస్థ గత సంవత్సరం జూన్ నెలలో వీటిని పూర్తి చేయాల్సివుండగా ఇంతవరకు ఒక కొలిక్కిరాలేదు. పనులు చేపట్టి ఆరు నెలలు గడుస్తున్నా కొంతైనా పూర్తికాకపోవడం, నత్తనడకన సాగుతుండడం పట్ల జలాశయ ఇంజనీర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా కాంట్రాక్టర్‌లో చలనం లేదు. ఇటీవల రాష్ట్ర జలాశయాల ఇన్‌ఛార్జి ఇంజనీరు ప్రకాష్‌రావు సోమశిలను సందర్శించి పనులు జరుగుతున్న తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి కాంట్రాక్టర్‌కు మెమో ఇచ్చామని అధికారులు చెప్తున్నా పనులు వేగవంతంగా జరగకపోవడం పట్ల అధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

నిశ్శబ్దంగా ఉపాధి హామీ నిధుల స్వాహా!

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద అమలవుతున్న పనుల్లో అక్రమాలు వెలుగు చూస్తూనే వున్నాయి. రోజురోజుకు జిల్లావ్యాప్తంగా ఈ పథకంలోని లోపాలు, అక్రమాలు త్రవ్వేకొద్దీ బయటపడుతున్నాయి. అన్నీ సక్రమంగానే జరుగుతున్నాయి. అంతా బాగానే అమలవుతోంది అంటూ చెప్పిన అధికారులకు సోషల్ ఆడిట్ తనిఖీలతో గొంతులో పచ్చివెలక్కాయ పడినట్లయింది. అక్రమాల చిట్టాలు బట్టబయలవుతున్నాయి. గత మూడు నెలల కాలంలో సోషల్ ఆడిట్ ద్వారా చేపట్టిన తనిఖీల్లో జిల్లాలోని 18 మండలాల్లో ఉపాధిహామీ పనుల్లోని అక్రమాలు బహిర్గతం అయ్యాయి. తాజాగా అల్లూరులో జరిగిన తనిఖీల్లో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగు చూశాయి. ఇల్లు నిర్మించకుండానే బిల్లు మంజూరు చేయడం, పాతికేళ్ల క్రిందట మరణించిన వ్యక్తిని కూలీగా చూపించడం భారీగా జరుగుతున్న అక్రమాలకు మచ్చుతునకగా చెప్పొచ్చు. పురిణి పంచాయితీలో ఎస్.కె.కరిమున్నీసా అనే లబ్ధిదారురాలు ఇల్లు నిర్మించకుండానే 3,200 రూపాయలు మంజూరు చేసినట్లు తనిఖీల్లో బయటపడింది. ఇస్కపల్లి పంచాయితీలో పాతికేళ్ల క్రిందట కాకుటూరు శ్రీనివాసులు అనే వ్యక్తి చనిపోగా, అతనిని కూలీగా చూపించి ఆరు రోజులు పని చేసినట్లు 557 రూపాయలు చెల్లించడం వెలుగు చూసింది. ఇందుపూరు పంచాయితీలో అధికారుల అనుమతి లేకుండానే 65 మంది కూలీలకు 11వేల రూపాయలు చెల్లించడం ఈ తనిఖీల్లోనే అధికారులు గుర్తించారు. తూర్పు గోగుల

సోషల్ ఆడిట్‌లో బట్టబయలవుతున్న అవినీతి.

పల్లి, నార్త్ ఆములూరు, తదితర గ్రామాల్లోనూ పలు అవకతవకలు బయటపడుతున్నాయంటే ఈ పథకం ఎంతగా ప్రక్కదారి పడుతున్నదో తేటతెల్లం అవుతున్నది.

అధికారుల మాట నమ్మి నిండా మునిగిన రైతులు!

ఉద్యానవన శాఖాధికారుల మాటలు నమ్మి బత్తాయి మొక్కల నర్సరీని ఏర్పాటుచేసిన ఓబిలి మండలం రైతులు తీవ్రంగా నష్టపోయి దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. మండలంలోని ఆర్మేనిపాడుకు చెందిన రైతులు పలువురు జామాయిల్, సరుగుడు, నిమ్మ నార్లు పోసి అమ్మకాలు సాగిస్తుండేవారు. అయితే మార్కెట్ చూపిస్తాము, బత్తాయి నారుపోయండని ఉద్యానవన శాఖాధికారులు చెప్పడంతో ఆశపడ్డ రైతులు ఇప్పుడు నిండా మునిగారు. ఈ మొక్కలను పెంచేందుకు వారు లక్షలాది రూపాయలు ఖర్చుచేశారు. అదును దాటి ఏడాది గడుస్తున్నా ఒక్క మొక్కా అమ్ముడు పోలేదు. నర్సరీ ఏర్పాటు చేసుకోండి మార్కెట్ చేయిస్తామన్న అధికారులు అంతులేకుండా పోయారు. తమకు న్యాయం చేయాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకుండా వింజమూరులోని మొక్కలను కొనుగోలు చేయించారు. కమీషన్లకు తలొగ్గిన అధికార్లు తమకు అన్యాయం చేశారని, వారి మాటలు నమ్మి లక్షల రూపాయలు నష్టపోయామని రైతులు లబోదిబోమంటున్నారు. చివరకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సబ్సిడీ కూడా ఇవ్వలేదని వారు వాపోతున్నారు.



తగ్గిన పండుగ కళ!

ధరలు పరుగెడుతూ కారణమో?



సండేమార్కెట్‌లో భోగి రోజు అంతంతమాత్రంగానే కొనుగోళ్లు.

సంక్రాంతి వచ్చిందంటే పల్లెలు కళకళలాడుతుంటాయి. వరికోతలు పూర్తయి ధాన్యం ఇంటికి వచ్చే వేళ గొడ్డు గోదా, పిల్లపాపలతో పండుగ సంబరాలు అంబరాన్నంటేవి. పండుగ రోజుల్లో గంగిరెద్దులవాళ్లు, హరిదాసులు, జంగం దేవరలు ఇళ్ల వద్దకు వచ్చి ఆయా కుటుంబాలు ఇచ్చినవి పుచ్చుకొని వారిని సుఖసంతోషాలతో వుండాలని దీవెనలు అందించేవారు. పండుగల్లో ముఖ్యంగా చెప్పుకోవలసింది పిండివంటలు, మిగతా ప్రాంతాలతో పోలిస్తే జిల్లాలో పండుగ సాంప్రదాయాలు ప్రత్యేకంగా వుంటాయి. అరిసెలు ఈ వంటకాలలన్నింటిలో ప్రధానమైనవి. ఇళ్లలో వారంరోజుల ముందుగానే పిండి దంచి అరిసెలు కాల్చేవారు. ఇక యువతులు పండుగ రోజుల్లో వారిళ్ల ముందు వేసే ముగ్గులు ఎంతో ఆకట్టుకొనేలా వుండేవి. పలు రకాల రంగులను వాడి వేసే ముగ్గులతో కొత్త శోభ వచ్చేది. వీటితోపాటు భోగిమంటలు వేసేందుకు ఒకరితో ఒకరు పోటీపడేవారు. ఇదంతా గతం... ఇప్పుడు ఈ పండుగ సంబరాలు కన్పడడం లేదు. పిండివంటల ఘుమఘుమలు ఇళ్లలో రావడం లేదు. కారణం ఇంట్లో చేసే అలవాటు మానేసి రెడీమేడ్‌గా దొరికే వాటిని తెచ్చుకోవడమే. ఇక గంగిరెద్దులవాళ్లు, హరిదాసులు, జంగం దేవరలు కనుమరుగైపోయారు.

కొరవ 14వ పేజీలో



దరఖాస్తులివ్వను క్యూలో నిల్చున్న నిరుద్యోగ ఉపాధ్యాయులు.

కాబోయే అయ్యవార్లకు ఎన్ని కష్టాలో!

ప్రభుత్వ స్కూళ్లలో అయ్యవార్ల ఎంపిక పరీక్ష (డిఎస్సీ) నిర్వహించేందుకు ప్రభుత్వం సమాయత్తం కావడంతో చాలా కాలంగా దీనిపై ఆశలు పెట్టుకొన్న నిరుద్యోగులకు ఉత్సాహం కల్గింది. దీనికి సంబంధించిన దరఖాస్తు ఫారాలను పోస్టాఫీసులు, ఈ-సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం అమ్మకాలు సాగించింది. దరఖాస్తు ఫారాల అమ్మకాల్లో చూపించిన శ్రద్ధ అభ్యర్థుల నుంచి వాటిని తిరిగి స్వీకరించడంలో ఘోరంగా విఫలమౌతుంది. జిల్లా అధికార యంత్రాంగం. ఆప్లికేషన్‌లు తీసుకొనేందుకు నెల్లూరు మూలాపేటలోగల బాలికోన్నత పాఠశాలలో కౌంటర్లు ఏర్పాటు చేశారు. కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు దరఖాస్తు ఫారాలను ఇచ్చేందు వచ్చే అభ్యర్థులను వేదనకు గురిచేస్తున్నారు. సర్టిఫికేట్లు తనిఖీ పేరుతో గంటల తరబడి నిలుచోబెట్టడం, నిర్లక్ష్యంగా సమాధానమిస్తుండడంతో సుదూర ప్రాంతాల

అప్లికేషన్ ఇచ్చి రావడమే పెద్ద పరీక్ష

నుంచి వచ్చిన అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారు. సీనియర్ హెడ్‌మాస్టర్లు, టీచర్లను ఈ కౌంటర్లలో నియమించినా వారికి అభ్యర్థుల నుంచి దరఖాస్తు ఫారాలను తీసుకొని త్వరగా పంపిచాలన్న ఇంగిత జ్ఞానం లేకపోవడంతో ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయేంత వరకు పడిగాపులు కాస్తున్నారు. దీనికి తోడు టోకన్ సిస్టం ప్రవేశపెట్టిన అధికారులు దానికి తగినట్లు పని వేగవంతం చేయడంలో విఫలమయ్యారు. 9వ తేది అయితే సంక్రాంతి సెలవులకు ముందు చివరి పని దినం రావడంతో ఎక్కువ మంది సిబ్బంది పాఠశాలకు వెళ్లడంతో కౌంటర్లు ఖాళీ అయి తగ్గిన సిబ్బంది లేక అభ్యర్థులు పడిన అవస్థలు చెప్పనలవి కాదు. సీనియర్ అని డిప్యూటీ డిఇఓ బంగారయ్యను ఇన్‌ఛార్జిగా నియమించినా ఆయన అప్లికేషన్‌లు పరిశీలించడంలో తన సహజ ధోరణిలో అయోమయానికి గురౌతుండడం అభ్యర్థులకు అగ్నిపరీక్షగా మారింది.



ముత్తుకూరు - నేలటూరు మధ్య దెబ్బతిన్న రోడ్డు.

ధ్వంసమైన గ్రామీణ ప్రాంతరోడ్లు!

గ్రామీణప్రాంతాల్లోని రోడ్లు పూర్తిగా ధ్వంసమైపోయాయి. ఈరోడ్లపై ద్విచక్ర వాహనాలు, కార్లు, చివరికి ఆర్టీసి బస్సులు వెళ్లడం కూడా కనాకష్టమై పోయింది. రాష్ట్రప్రభుత్వం రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం లేదని చెప్పి పంచాయితీరాజ్ ఇంజ

ఎత్తిచూపిన చిరంజీవి

నీరింగ్ విభాగం అధికారులు, ప్రజాప్రతినిధులు చేతులు దులుపుకొంటున్నారు. తీరప్రాంత మండలాలైన కావలి, బోగోలు, అల్లూరు, విడవలూరు, ఇందుకూరుపేట, ముత్తుకూరు, వెంకటాచలం, చిల్లకూరు, కోట, వాకాడు, మనుబోలు, తడ ప్రాంతాల్లో రోడ్లు పర్యాటక, ట్రాఫిక్ మూలంగా ఛిద్రమైపోయాయి. మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో వీటిపై ప్రయాణం కనాకష్టమవుతుంది. ఇటీవల జిల్లాలో వీరంపల్లి, బిరదవోలు, బి.చెర్లోపల్లి, సర్వేపల్లి, దమ్మాయిపాళెం, పంటపాళెం, ముత్తుకూరు రోడ్లపై తిరిగిన ప్రజారాజ్యం పార్టీ అధినేత చిరంజీవి జిల్లాలో రోడ్ల దుస్థితిని సభల్లో ఎండ గట్టారు.

ఎన్‌డిఏ ప్రభుత్వ హయాంలో తీరప్రాంత మండలాల్లోని కొన్ని గ్రామాల్లో ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన పథకం క్రింద తారురోడ్ల నిర్మాణం జరిగింది. ఈ రోడ్లను నాసిరకంగా నిర్మించడంతో దుస్థితికి చేరాయి. తీరప్రాంతాల్లోని 100 గ్రామాల రోడ్ల

కొరవ 14వ పేజీలో

ఈ ఖైదీ మరణానికి కారకులెవరు?

నెల్లూరు సెంట్రల్ జైలులో శిక్షననుభవిస్తున్న ఖైదీలపట్ల జైలు సిబ్బంది అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరి వల్ల వారు ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. డబ్బున్న ఖైదీలు దగ్గినా పెద్దాసుపత్రికి పంపుతున్న జైలు అధికారులు సామాన్య ఖైదీల పట్ల శ్రద్ధ చూపకపోవడం వల్లే వారంరోజుల క్రితం నెల్లూరు జైలుకు వచ్చిన ఖైదీ భాస్కర్‌రావు(65) ప్రాణాలు కోల్పోయాడు. గుంటూరు జిల్లాకు చెందిన భాస్కర్‌రావుకు ప్రకాశం జిల్లా సింగరాయకొండలో జరిగిన ఓ హత్యకేసులో శిక్షపడింది. రాజమండ్రి సెంట్రల్ జైలులో శిక్షననుభవిస్తున్న ఈ ఖైదీని వారంరోజుల క్రితం నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ఇక్కడకు వచ్చాక భాస్కరరావుకు ఛాతినొప్పి, దగ్గు, జ్వరం ఎక్కువయ్యాయి. ఈ విషయం జైలు అధికారుల దృష్టికి తీసుకెళ్తే లంచం ఇస్తేనే ఆసుపత్రికి పంపుతామని చెప్పినట్లు సమాచారం. జైలు అధికారులు అడిగిన లంచం ఇవ్వలేక, ఆసుపత్రికి వెళ్లలేక 11తేది ఉదయం భాస్కరరావు సెంట్రల్ జైలులో తుదిశ్వాస విడిచాడు. నెల్లూరు సెంట్రల్ జైలులో గతంలో ఇద్దరు డాక్టర్లు డ్యూటీ నిర్వహించేవారు. ప్రస్తుతం ఒకే మహిళా డాక్టర్ ఉండడంతో ఆమె డ్యూటీ చేయడం కష్టంగా

కొరవ 14వ పేజీలో

పాలస్తీనాపై దాడులు అమానుషం!

నెల్లూరులో సిపిఎం నిరసన ప్రదర్శన



పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ నెల్లూరు డైకస్‌రోడ్డు సెంటర్‌లో ధర్నా చేస్తున్న సిపిఎం కార్యకర్తలతో డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు.

పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ డైకస్ రోడ్డు సెంటర్‌లో సిపిఎంపార్టీ 25, 29, డివిజన్ల శాఖల నేతృత్వంలో రాస్తారోకో జరిపింది. ఈ సందర్భంగా ప్రదర్శనకారులను వుద్దేశించి డిప్యూటీ మేయర్ మాదాల వెంకట్వేర్లు మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులు అమానుషం. అమెరికా ప్రోద్భలంతో ఈ దాడులు జరుగుతున్నాయి. ఐక్యరాజ్యసమితి, ప్రపంచ ప్రజలందరూ ఈ దాడులను ఖండిస్తున్నా ఇజ్రాయెల్ దురహంకారంతో ఈ దాడులు చేస్తుందన్నారు. అనంతరం ఇజ్రాయెల్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో 25, 29 డివిజన్ శాఖల కార్యదర్శులు షేక్ జిలానీ, షేక్ షబ్బీర్, పార్టీ ముఖ్య నాయకులు షంషాద్ బేగం, రఫీ, మునీర్, మొహమ్మద్, షరీఫ్, రబ్బాని, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేసిన స్వర్ణవేదిక!

బారాషహీద్ దర్గా దగ్గరకు రొట్టెల పండుగకు విచ్చేసిన వేలాది మంది భక్తులకు 9తేది పోలీసాఫీసు వీధిలోని స్వర్ణ వేదిక కళ్యాణ మండపం నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ దారి

కొరవ 14వ పేజీలో

రొట్టెల పండుగకు వచ్చి నానాపాట్లు పడిన భక్తజనం!

నెల్లూరు బారాషహీద్ దర్గావద్ద ఐదురోజులపాటు జరిగిన రొట్టెల పండుగకు జిల్లా యంత్రాంగం అరకొర ఏర్పాట్లు చేయడంతో ఈ పండుగకు తరలివచ్చిన లక్షలాది మంది భక్తులు పడరాని పాట్లుపడ్డారు. దర్గా ఫెస్టివల్ కమిటీ మొదలు అన్ని ఏర్పాట్లలో పెత్తనం ఎమ్మెల్యే వివేకానందరెడ్డిదే. ఆయన చెంచాలు ఆయన చుట్టు తిరగడం తప్ప దర్గా, చెరువు దగ్గర పోటెత్తిన జనాలు ఇబ్బంది పడకుండా ఎటువంటి ఏర్పాట్లు చేయలేక పోయారు. గత ఏడాది దర్గా దగ్గర భక్తులు సేదతీర్చను రేకుల షెడ్ల నిర్మాణానికి శంకుస్థాపన జరిగినా పనిలో ప్రగతి లేదు. పది నుంచి పదిహేను షామియానాలను కార్పొరేషన్ ఏర్పాటుచేసినా వివరీతంగా వచ్చిన భక్తులకు అవి చాలక రాత్రి పూట మంచు, చలిలోనే విశ్రమించాల్సి వచ్చింది. త్రాగునీటిని అంతంత మాత్రంగానే ఏర్పాట్లు చేయడంతో మంచినీటికై పడరానిపాట్లు పడ్డారు. మహిళల కోసం తాత్కాలిక మరుగుదొడ్లు, స్నానవుగదులు తగినన్ని ఏర్పాటు చేయడంలో కార్పొరేషన్ అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమయ్యారు. కార్పొరేషన్ కమీషనర్ ఆంజనేయులు, వివేకానందరెడ్డి తోకలా తిరగడం తప్ప పారిశుద్ధ్యం గూర్చి పెద్దగా పట్టించుకోక పోవడంతో ఈ ప్రాంతంలో రేగిన మురుగుకంపు కలెక్టర్, ఎస్పీల ఐంగ్లాలు దాటి వచ్చింది. దర్గాలో భక్తులు పోయేందుకు క్రమపద్ధతిలో క్యూలైన్లు ఏర్పాటు చేయకపోవడంతో బారా షహీద్ల దర్శనానికి మహిళలు, పిల్లలు, వృద్ధులు గంటల తరబడి నిరీక్షించక తప్పలేదు. 9, 10 తేదీల్లో ఓమోస్తరు తొక్కిసలాటలో మహిళలు కాస్త నలిగారు.



చెరువులో దిగి రొట్టెలు పట్టుకొంటున్న భక్తులు.

అరకొర ఏర్పాట్లతోనే ఇబ్బందులు

చెరువులో అంతంత మాత్రంగా నీళ్లు వుండడంతో వచ్చిన లక్షలాది మంది జనం రొట్టెలు పట్టుకోను దిగడంతో అది మురికి మడుగులా తయారయ్యింది. 8తేది తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు దర్గాను సందర్శించినప్పుడు 'ఫాతేహా' నిర్వహించను ముజావర్‌ను కూడా ఎమ్మెల్యే వివేకానందరెడ్డి లేకుండా చేశారు. సమాచార మంత్రి రామనారాయణరెడ్డి, సూళ్ళూరుపేట ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం దర్గాను సందర్శించారు. ఎమ్మెల్యే వివేక, భూమంత్రి కలసి వైఎస్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని, కమీషనర్‌రెడ్డి బృందం చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, మేయర్ పురిమిశైలజ చిరంజీవి ముఖ్యమంత్రి కావాలని రొట్టెలు పట్టారు. ప్రఖ్యాత సినీ దర్శకుడు ఎ.ఆర్.రెహమాన్ తల్లి 9వతేది గంధ మహోత్సం సందర్భంగా బారాషహీద్లను సందర్శించారు. కడప పీఠాధిపతి ఆరిపుల్లా గంధం చదివింపులు చేయగా, మైనార్టీనేత షమ్మి గంధాన్ని కోటమిట్ట నుంచి తీసుకొచ్చారు.



చలిలో నిద్రిస్తున్న భక్తులు.

వుద్యోగం, ఆరోగ్యం, సౌభాగ్యం రొట్టెలకు మంచి డిమాండ్ వుండింది. గాంధీనగర్‌లోని సాయిబాబా దేవస్థానం వారి ఉచిత భోజనం, ఆనం వెంకటరమణారెడ్డి పందిళ్ళ ప్యాకెట్లు, డాక్టర్ రవి, డాక్టర్ యశోధరల పురిత వైద్యసేవలు ప్రజలకు కొద్దోగొప్పో ఉపయోగపడ్డాయి. ఎస్పీ మల్లారెడ్డి పెలు మార్లు దర్గా దగ్గరకు రావడంతో పోలీసులు జాగ్రత్తగా డ్యూటీ చేయడంతో దొంగతనాలతో పాటు మహిళలను వేధించే చర్యలు లేకుండా పోయాయి. ప్రతి ఏడాది లక్షల రూపాయలు హాండీ వసూళ్లను వక్ఫ్‌బోర్డు ఖాతాలో జమ వేసుకొనే బదులు దర్గా దగ్గర కనీస వసతుల కల్పనకు అధికార యంత్రాంగం, పాలకులు తగిన చర్యలు తీసుకొంటే బాగుంటుంది.



చిల్లరకు భలే కొరత!

చిల్లరకు భలే కొరత ఏర్పడింది. ఎక్కడ చూసినా చిల్లరకు వెతుక్కోవడం కన్పిస్తుంది. ఎక్కడ విన్నా చిల్లర లేదు ఏదన్నా తీసుకోండి అన్న మాటే విన్పడుతుంది. అర్ధరూపాయలు అయితే ఏనాడో కనుమరుగైపోయాయి. రూపాయలకు వెతుక్కొంటున్నారు వ్యాపారులు. గతంలో కొందరు తిరుమల నుంచి చిల్లర తీసుకొనివచ్చి కొంత కమీషన్ తీసుకొని వాటిని వ్యాపారులకు అందజేసేవారు. ఇప్పుడు తిరుమల హాండీలోనూ నాణాలు తగ్గిపోయాయి. అక్కడ నుంచి వీటిని తెచ్చేవారు లేకపోవడంతో స్థానికంగా వ్యాపారం చేసేవారు సేదు బిక్షగాళ్లపై ఆధారపడుతున్నారు. వారి వద్ద నుంచి చిల్లర తీసుకొంటున్నా కొరత మాత్రం వుంటున్నది.

అల్లాడుతున్న జనం

దీనిని ఆసరాగా చేసుకొని అంగళ్లవాళ్లు చిల్లర లేదు అనే సాకు చూపించి చాక్లెట్లు, షాంపు ప్యాకెట్లు ఇస్తుండడంతో వినియోగదారులకు వ్యాపారుల మధ్య తగాదాలు వస్తున్నాయి. బస్సులలో సైతం ఇదే తీరు. చిల్లర లేదు అని ఒకే మాట చెప్పి రూపాయలు ఎగవేస్తుండడంతో ప్రయాణీకులు గొడవ పడుతున్నారు. మా వద్ద డబ్బులు తక్కువైతే టిక్కెట్ ఇవ్వరు, మీరు మాత్రం చిల్లర లేదంటే మేము గమ్మున వుండాలా అని ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద చిల్లరకు మాత్రం భలే డిమాండ్ వుంది.

ఘనంగా బీద రవిచంద్ర జన్మదినం

తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు

తొరవ 14వ పేజీలో



ఏదేశమేగినా ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

పాఠకులకు ప్రత్యేక కానుక

డెబ్బయ్ తొమ్మిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో ప్రత్యేక కానుకగా "సెల్లో" హాట్ పాట్ అందిస్తున్నాము.

1-12-2008 నుండి 31-3-2009 కాలంలో
చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

సంవత్సర చందా రూ.200/- **జీవిత చందా రూ.1000/-**

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

వారఫలాలు

తేది 17-1-2009 నుంచి 23-1-2009 వరకు మకరంలో రవి, బుధ, గురు, రాహువులు; ధనస్సులో కుజుడు; కుంభంలో శుక్రుడు; సింహంలో శని; కర్కాటకంలో కేతువు; కన్య, తుల, వృశ్చిక, ధనస్సుల్లో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

శుభముహూర్తాలు లేవు.

జనవరి తిధులు

పుష్య బహుళ

17	శని	సప్తమి	రా.7.48	గం.ల.వ
18	ఆది	అష్టమి	రా.8.50	గం.ల.వ
19	సోమ	నవమి	రా.10.32	గం.ల.వ
20	మంగళ	దశమి	రా.12.40	గం.ల.వ
21	బుధ	ఏకాదశి	తె.3.15	గం.ల.వ
22	గురు	ద్వాదశి	తె.5.56	గం.ల.వ
23	శుక్ర	త్రయోదశి	పూర్తిగా	

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పొగతోట, నెల్లూరు - 1.
E-mail:maripmgg@yahoo.com



మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఏపేవో చేయాలని పథకాలు వేస్తారు. కానీ నిరాశ ఎదురౌతుంది. చుట్టుప్రక్కల వారితో జాగ్రత్తగా వ్యవహరించాలి. అధికారుల ఒత్తిడి ఎక్కువ. సంతానమూలకంగా సుఖసంతోషాలు పుంటాయి. స్నేహితుల వల్ల మానసికంగా ఇబ్బందులుండవచ్చు. సంఘంలో గౌరవ మర్యాదలు కొంత కొరవడుతాయి. వ్యాపారులకు కొంత మనశ్శాంతి కొరవడుతుంది. క్రింది వారిని గమనిస్తూ వుండాలి. తల్లి అనారోగ్యం ఆందోళనను కల్గించవచ్చు.



వృషభం
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశీర్ష 1,2 పా.)

తల్లికి అనారోగ్య సూచనలున్నాయి. మిత్రుల సాయం బాగా వుంటుంది. బంధువులమూలంగా చింతాక్రాంతులవుతారు. సంతానవృద్ధి ఆనందాన్నిస్తుంది. వివాహాదులు నిశ్చయమవుతాయి. ధనాదాయం వున్నా ఖర్చులధికం. సోదరులు సాయపడతారు. తండ్రికి మనశ్చింత అధికమౌతుంది. వ్యాపారులకు చిన్న చిన్న పోటీలున్నా లాభాలనార్జిస్తారు. రాజకీయులకు చాలా చక్కని సమయం. విద్యార్థులకు సుఖసంతోషాలుంటాయి.



మిథునం
(మృగశిర 3,4 పా., ఆర్ద్ర పునర్వసు 1,2,3 పా.)

ఇంటాబయట మంచి వాతావరణం. సంతానానికి వివాహం నిశ్చయమౌతుంది. అడ్డంకులన్నీతొలగి అన్ని పనులు సాగుతాయి. కళత్ర సంబంధం చక్కగా వుంటుంది. సోదరులు కొంత అసంతృప్తికి గురిచేస్తారు. విందులు వినోదాల్లో పాల్గొంటారు. ఇతరులకు చేతి సాయమందిస్తారు. ధనాదాయం బాగుంటుంది. ప్రయాణాలు లాభిస్తాయి. వ్యాపారులకు మంచి లాభార్జన సమయం. ఇనుము, గృహోపకరణాల వ్యాపారులు లాభపడతారు.



కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

గృహోపకరణాల మూలంగా నష్టాలుండవచ్చు. విద్యుత్తురికరాలు జాగ్రత్తగా వాడాలి. సోదరుల సాయం అందుతుంది. భార్యాభర్తల మధ్య అసంతృప్తి వుంటుంది. నోరు పారేసుకోవద్దు. బంధువుల సాయం అందుతుంది. సంతానం అనారోగ్యానికి గురికావచ్చు. ప్రేమవ్యవహారాలు సాఫీగా సాగవు. వ్యాపారులకు మంచికాలమనే చెప్పాలి. కమ్యూనికేషన్స్ ఐటమ్స్ వారు, ఫ్యాన్సీ, బంగారు వ్యాపారులు లాభపడతారు.



సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

ఆచితూచి అడుగేయాలి. సోదరులకు, లేదా సోదరుల మూలంగా కష్టనష్టాలుండవచ్చు. వారమంతా అశాంతి ఎదురౌతుంది. ధనాదాయం అంతగా వుండదు. ఆర్థిక లావాదేవీలు అరకొరగా వుంటాయి. ఎట్లా తెగని పనులు ఆందోళన కల్గిస్తాయి. వ్యాపారులు స్థిరాస్థులపై మనసు మళ్లించడం మంచిది. రాజకీయులు ధృఢమైన, స్థిరమైన నిర్ణయాలు తీసుకోవాలి. ఉద్యోగులు పైవారి వత్తిళ్లు ఎదుర్కొంటారు.



కన్య
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

తెలివితేటలు చక్కగా, చురుకుగా పనిచేస్తాయి. ఖర్చులధికం. ప్రయాణాల్లో కష్టాలుంటాయి. పితృవర్గం మూలంగా ఖర్చులు. కొందరికి విదేశాల నుండి ఆదాయ మార్గాలు కానవస్తాయి. భూ, భవనాలు కొనే యోచన చేస్తారు. తల్లికి అనారోగ్య సూచనలు. ప్రయాణాలు వద్దు. సులభతరమైన పనులు కూడా నిదానంగా సాగుతాయి. వ్యాపారులు లాభార్జన బాగా చేస్తారు. సాఫ్ట్‌వేర్, లిక్కర్ రంగాలలోని వారు లాభపడతారు.



తుల
(చిత్త 3,4 పా., స్వాతి, విశాఖ 1,2,3 పా.)

స్నేహితుల మూలంగా లాభపడే అవకాశాలున్నాయి. ఆర్థిక లావాదేవీల్లో ఒడుదుడుకులేర్పడతాయి. తండ్రి, తండ్రి వంటి వారికి తీవ్ర సమస్యలుంటాయి. చేసే పనిలో అసంతృప్తి చోటు చేసుకొంటుంది. పొత్తికడుపునకు సంబంధించిన అనారోగ్య బాధ వుండవచ్చు. కీళ్ల బాధలున్న వారికి అధికమౌతుంది. రుణమూలక ధనప్రాప్తి. గృహనిర్మాణ పనులకు అడ్డంకులుండవచ్చు. రాజకీయులకు అన్నివైపుల తలనొప్పి వుంటుంది.



వృశ్చికం
(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

శ్రమాధిక్యత ఎక్కువ. అనుకూలంగా వుండినవారు విరుచుకపడతారు. ఓర్పుతో నవ్వుతూ ముందుకుపోవాలి. అగ్ని ప్రమాదావకాశాలున్నాయి జాగ్రత్త. భార్యాభర్తల సంబంధం చక్కగా వుంటుంది. సోదరుల సాయం అందుతుంది. కడుపునొప్పి, ఇతర బాధలుంటాయి. అలసట, శ్రమ అధికం. వ్యాపారులు ఖాతాదారులతో సుముఖంగా మాట్లాడాలి. రాజకీయులు ఇతరుల్ని విమర్శించడం చేయరాదు.



ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

అలసట, త్రిప్పట పనిభారం వుంటుంది. దగ్గరివారు సరిగా అర్థం చేసుకోరు. కుటుంబంలో పరస్పర సఖ్యత లోపిస్తుంది. భార్యాభర్తల మధ్య అవగాహన వున్నా వాద ప్రతివాదాలు చోటు చేసుకొంటాయి. ఖర్చు అధికమైనా ఆదాయం బాగుంటుంది. తోటివారు మోసగించే అవకాశాలున్నాయి జాగ్రత్త. పితృవర్గం వారికి మంచిది కాదు. వ్యాపారులు కొంత వెనుకంజ వేస్తారు. రావలసిన బాకీలు వసూలు కావు.




మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

గొంతు, ఊపిరితిత్తులకు సంబంధించిన చిరుబాధలుంటాయి. మేమమామ వర్గానికి ఇబ్బందులుండవచ్చు. భార్యాభర్తల మధ్య అవగాహన బాగుంటుంది. ధనాదాయానికి లోటుండదు. ప్రయాణాలు సాఫీగా సాగుతాయి. మాతృవర్గం మూలంగా సుఖప్రాప్తి. వ్యాపారులకు అదృష్టం పడుతుంది. పబ్లిందల్లా బంగారమే. ఉద్యోగులకు, అధికారుల ఆదరణతోపాటు పని ఒత్తిడి ఎక్కువ.



కుంభం
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

ప్రమాదాలు పొంచి వున్నాయి. విద్యుత్ పరికరాలు జాగ్రత్తగా వాడండి. అగ్ని భయం. కళత్ర సంబంధం చక్కగా వుంటుంది. రుణబాధలు తొలుగుతాయి. ఆకస్మిక ధనలాభం. బంధువర్గ మూలంగా కష్టనష్టాలు, సంతానం కొంత హాయినిస్తుంది. వృత్తిలో లాభాలు, రాజకీయులకు చక్కని అవకాశాలు. అడ్డంకులు వచ్చినా అవి తమ మేలుకే పరిణమిస్తాయి. వ్యాపారులకు పోటీలున్నా సులభంగా ఎదుర్కొని మంచి ఫలితాలు.



మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

పబ్లిక్ రిలేషన్స్ బాగుంటాయి. నమ్మకంగా అన్ని పనులు కానసాగించుకొంటారు. కళత్రంతో భిన్నాభిప్రాయాలుంటాయి. సోదరులు కలసి వస్తారు. సంతానం అభివృద్ధి పథంలోకి పోవడం ఆనందాన్నిస్తుంది. ధనాదాయం చక్కగా వుంటుంది. శ్రమ తగ్గి పనులు సులువుగా చేసుకొంటారు. బంగారు, ఫ్యాన్సీ వ్యాపారులు లాభపడుతారు. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి అడ్డంకులు. వృత్తిపరులకు, కళాకారులకు శ్రమాధిక్యత. ధనలాభం.

మనుషులపై చంద్రుని ప్రభావం!

డాక్టర్ శిరీష చెన్నై

** నవగ్రహ ప్రభావం 'మిథ్య'. అదో ఛాందసమని మా అభిప్రాయం?*

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, అమెరికన్ సైన్సెస్ అమావాస్య, పౌర్ణమి రోజులలో సముద్రంపైన, మనుషులపైన చంద్రుడి ప్రభావం వున్నట్లు స్పష్టం చేశాయి. ఆ రిపోర్టు ఒకసారి చదివి 'అజ్ఞానాన్ని' తుడిచేయండి.

జి.ఉమాశంకర్ గుంటూరు

** ఆగ్నేయ, ఈశాన్యాలలో సూర్యుడు ఉదయిస్తున్నప్పుడు, తూర్పు అదేనని మా అభిప్రాయం.*

ఉత్తరాయణ, దక్షిణాయన కాలాల్లో సూర్యోదయం మీరన్నట్లు జరుగుతుంది. వాస్తుశాస్త్రాల్లో మూలల్ని 'తూర్పు'గా పరిగణించడం జరగదు.

గుంటి జయసూర్య గూడూరు

** మాయింటి ప్రాంతాల్లో తోక చుక్క దూసుకపచ్చినట్లనిపించింది.*

'తోకచుక్కలపాతం' ప్రక్రియ సహజమని విశ్వామిత్ర వాస్తు చెబుతోంది. అంచేత 'పీడన' ఉండదు. భయపడకండి.

వి.అంబికారాణి కర్నూలు

** పాప పేరును బట్టి, పుట్టిన తేదీని బట్టి రాశులు మారుతాయా?*

అవును రాశులు మారుతాయి. అయితే పుట్టిన తేదీని బట్టి వచ్చే రాశి గుణాలే విశిష్టంగా వుంటాయి.

సూరాని ఉషారాణి తడ

** వారిలో మార్పు వస్తుందా? మాయిల్లు బాగుపడుతుందా?*

పశ్చిమ దోషాలున్నప్పుడు యజమాని ప్రవర్తనలో విపరీతాలుంటాయి. పశ్చిమ నైరుతి ద్వారాన్ని వాయువ్యానికి మార్చండి. వాస్తు 'ప్రతిక్రియా' యంత్ర ప్రతిష్ట చేయండి.

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 2322345
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

పి.నారాయణస్వామి ఆత్మకూరు

** పశువులశాల ఎక్కడ, గడ్డివామి ఎక్కడ, ఈశాన్యంలో తొట్టి వుండవచ్చా?*

వాస్తు దోషాల వల్ల గాక గ్రహరాశుల వల్ల మీ ఆవిడ ప్రవృత్తి మార్పు జరిగింది. వాయువ్యంలో పశువులు, దక్షిణ పశ్చిమాల్లో గడ్డివాములు ఏర్పాటు చేసుకోండి. పూర్తి ఈశాన్యంలో ఎలాంటి బరువులు వుండకూడదు.

పాకనాటి శకుంతల నాయుడుపేట

** అబ్బాయి జాతకం, ఇంటి ప్లాను, వ్యూఫోటో పంపిస్తున్నాను.*

తూర్పు ఈశాన్యాన్ని స్నానాల గదిగా వాడకూడదు. అబ్బాయి పెంకితనానికి ఇలాంటి తూర్పు దోషాలే కారణమవుతాయి. అతనికి 'పగడం శ్రేష్ఠ' 1-5 కారెట్స్ కుడి సూర్యాంగుళీయానికి వేయండి.

డి.విజయలక్ష్మి ఉదయగిరి

** మా యింటి ప్లాను పంపిస్తున్నాను. దయచేసి లోపాలు చెప్పండి.*

నైరుతి సెప్టిక్ ట్యాంకు మీ అనారోగ్యాలకు కారణం. దాన్ని ఉత్తరం వైపు నిర్మించాలి. ప్లాను లోపాలు మీరు జతపరచిన కవరులో పంపిస్తున్నాను. గమనించండి.

ఎ.సూర్యనారాయణ వింజమూరు

** ఆస్తులు స్వాధీనం చేసుకోవాలని మా శత్రువుల కుట్ర. ఇందుకు వాస్తు దోషాలు కూడా 'జత' అవుతున్నాయి.*

ఆగ్నేయం 'బెడ్‌రూం' కలతల దాంపత్య జీవితాన్నిస్తుంది. నైరుతి వంటను ఆగ్నేయానికి, ఆగ్నేయం పడకను నైరుతికి మార్చండి. 'శక్తి' యంత్ర ప్రతిష్ట శత్రువులను తరిమి కొడుతుంది.

షేక్ ఖాంతియాజ్ ఉదయగిరి

** రెండు పృష్ఠాలు ప్లానులో చూపినట్లున్నాయి. కొట్టి వేయాలనుకుంటున్నాము.*

పరిశీలించాక వృక్షాల్ని తీసివేయాల్సిన అవసరం లేదు. మీ ఆవిడ అనారోగ్యానికి అవి ఏమాత్రం కారణం కాదు.

కవిత

"దూరపు కొండలు"

"పసుపు – పారాణిలతో
పెళ్లి పల్లకి ఎక్కి
ఫారెన్ కంట్రీలకు
వెళ్లే అతివలు
పాడి ఎక్కి డెడ్‌బాడీలై
స్వదేశాలకు తిరిగొస్తున్నారు
కన్నవారి కడుపుల్లో
కారు చిచ్చు రగిలిస్తున్నారు
దూరపు కొండలు నునుపు చెల్లీ!
విదేశీ వ్యామోహం వద్దు తల్లీ!
ఎన్ని చదువులు చదివినా
ఎన్ని గద్దెలెక్కినా
ఏ దేశమేగినా – ఎందుకాలిడినా
కట్నాగ్ని జ్వాలల్లో
కన్యామణులను
కాల్చి బూడిదచేసే
దుష్ట సంస్కృతి మారనంత వరకు
తప్పవు అతివలకు ఇక్కట్లు
తప్పవు పరలోకానికి టిక్కెట్లు"

– మోపూరు పెంచల నరసింహం, నెల్లూరు.


గిరిజనుల సర్వే నిధులు స్వాహా!

జిల్లాలోని యానాదులు, చల్లా యానాదుల సంఖ్యపై సర్వే చేయను తిరుపతికి చెందిన రైజ్ సంస్థకు బాధ్యతలు అప్పజెప్పి ప్రభుత్వం 25 లక్షల రూపాయలు విడుదల చేసింది. కాని ఈ సంస్థకు ఈ సర్వే చేసే సత్తా లేదు. ఈ నిధులను ఆ సంస్థ, ఐటీడిఏ అధికారులు. స్వాహా చేశారు.

జిల్లాలో గిరిజనుల జీవన విధానం, అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికపై ప్రయివేటు ఏజెన్సీ చేపట్టిన సర్వే తూతూమంత్రంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సర్వే కోసం దాదాపు 25 లక్షల రూపాయలు కేటాయించింది. జిల్లాలో గిరిజనులు ఎంతమంది వున్నారు? వీరిలో చల్లాయానాదులు ఎంతమంది? ఇప్పటివరకు ప్రభుత్వం ఎంతమందికి రుణాలు మంజూరు చేసింది? ఎంతవరకు అభివృద్ధి చెందారు? అన్న దానిపై సర్వే చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ సర్వే కార్యక్రమాన్ని సమగ్రంగా నిర్వహించాలని జిల్లా గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ)కు సూచించింది. తిరుపతికి చెందిన "రైజ్" అనే సంస్థకు సర్వే బాధ్యతలు అప్పగించి ముందుగా కొంత నగదు చెల్లింపులు కూడా చేశారు అధికారులు. సర్వే బాధ్యతలు అప్పగించి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి కావస్తుంది. అయినా కూడా జిల్లాలో గిరిజనులు, చల్లాయానాదులు జీవన విధానం, జనాభాపై సమగ్రమైన సర్వే జరగలేదు. సర్వే బాధ్యతలు స్వీకరించిన రైజ్ సంస్థ ప్రతినిధులు జిల్లాకు చెందిన కొంత మందిని సర్వే చేసేందుకు నియమించుకోవడం జరిగింది.

సర్వే కార్యక్రమంపై ఎటువంటి అవగాహన లేని వారిని నియమించుకోవడం కారణంగా వారు పూర్తి వివరాలు సేకరించలేకపోయారు. చల్లాయానాదులు నివసించే గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యుల పేర్లు ఆర్థికస్థితి గతులు, జీవన విధానం తదితర వివరాలు అడిగి రికార్డులలో నమోదు చేసుకోవాల్సి వుంటుంది. అయితే ఏ గ్రామంలోనూ నిబంధనల ప్రకారం సర్వే జరగలేదు. సర్వే బృందం గ్రామానికి వెళ్లి కూడలిలో కూర్చుని పంచాయతీ సభ్యులు లేదా సర్పంచ్‌ను అడిగి వివరాలు తీసుకొన్నారే తప్ప, ఇంటింటికి వెళ్లిన దాఖలాలు ఎక్కడా కనిపించలేదు.



నెల్లూరులోని ఐటిడిఏ కార్యాలయానికి బాధ్యత లేదా?

జిల్లా ఐటిడిఏ అధికారులు కూడా సర్వే విధి విధానాలపై స్పష్టమైన సమాచారం అందించడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారు. గతంలో జరిగిన జడ్పీ సమావేశం, డిఆర్సీ సమావేశాల సందర్భంగా గిరిజనుల సర్వే గురించి మంత్రులు మాట్లాడడం జరిగింది. ఒకసారి సర్వే జరుగుతుందని, మరొకసారి సర్వే పూర్తయిందని ఒక దానికొకటి పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు.

సర్వేచేసే విధానంపై ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను బయటపెడితే ఎక్కడ లోపాలు బహిర్గతం అవుతాయోనని అధికారులు భయపడుతున్నారు. సర్వే చేసిన సంస్థకు చెల్లించాల్సిన బకాయిలను సైతం చెల్లించారని సమాచారం. గిరిజనుల సంక్షేమం కోసం కృషి చేయాల్సిన అధికారులు, పాలకులు వీరి బ్రతుకుల గురించి ఏ మాత్రం ఆలోచించడం లేదంటే ఆశ్చర్యపోవనవసరం లేదు. గిరిజనుల సర్వే కోసం రాష్ట్రప్రభుత్వం కేటాయించిన 25 లక్షల రూపాయలలో కొంత భాగం దుర్వినియోగం జరిగినట్లు ప్రచారం జరుగుతున్నది.

సర్వే చేసిన "రైజ్" సంస్థ ప్రతినిధులు, ఐటిడిఏ అధికారులు నిధులను వాటాలుగా పంచుకొన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సర్వే చేసిన గ్రామాలకు వెళ్లి అధికారులు ఒక్క కుటుంబాన్ని కూడా సర్వే జరిగిన విధానంపై పరిశీలించలేదంటే అధికారులు ఎలా విధులు నిర్వహిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అధికారులు, సర్వే సంస్థ అవలంబిస్తున్న వైఖరి కారణంగా ప్రభుత్వ సంకల్పం, వుద్దేశం నీరు గారిపోయే అవకాశం ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గిరిజనుల సర్వే విధానాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది.



పంచమ వర్ధంతి

అమ్మ అనే పదానికి నిర్వచనంగా
అనురాగానికి ప్రతిరూపంగా
మా హృదయాలలో ప్రేమ పుష్పాలు పూయించిన అమృతమూర్తి
స్వర్గీయ కలవకూరు వెంకటరెడ్డి (KVR) గారి సతీమణి

శ్రీమతి కలవకూరు వెంకమ్మ గారి

పంచమ వర్ధంతి (19-01-09) సందర్భంగా
వారి పవిత్ర ఆత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము...

...కెవిఆర్ కుటుంబ సభ్యులు

కీ॥శే॥ కలవకూరు వెంకమ్మ గారు
స్వర్గీయ కలవకూరు వెంకటరెడ్డి (KVR) గారి సతీమణి
వ్యవస్థాపకులు : కెవిఆర్ బ్రదర్స్, నెల్లూరు
మరణం : 19-01-2004

తమన్నాతో సిద్ధార్థ చెట్టాపట్టాల్



హీరో సిద్ధార్థ తరచూ ప్రియురాళ్లను మార్చేస్తున్నాడు. చాలా రోజుల క్రితమే ఆయన తన భార్య మేఘాను వదిలేశాడు. ఇది జరిగిన కొన్నాళ్లకు బాలీవుడ్ హీరోయిన్ సోహా అలీ ఖాన్‌తో కలసి తిరిగాడు. ఇటీవల ఆమెనూ వదిలేశాడు. హ్యాపీడేస్ ఫేం తమన్నా అతడితో ప్రేమ సాగించేందుకు సమ్మతించిందట. కేరీర్‌పరంగా కూడా అతడితో స్నేహం తనకు కలసి వస్తుందన్న ఉద్దేశ్యంతో ఓకే చెప్పిందట. ప్రస్తుతం వీరిద్దరూ కలసి కొంచెం ఇష్టం, కొంచెం కష్టం సినిమాలో నటిస్తున్నారు. ఏ నైట్ పార్టీల్లో చూసినా వీరిద్దరు కలసి కనపడుతున్నారు. వీరిద్దరు ఎన్నాళ్లు కలిసి తిరుగుతారన్న సందేహాన్ని కృష్ణానగర్‌లో అందరూ వ్యక్తం చేస్తున్నారు.

బయటకురాని రాశి!



హీరోయిన్ అందాల రాశి ఆత్మన్యూనతాభావంతో బాధపడుతుంది. ఇటీవల ఏ ఫంక్షన్లకూ ఆమె హాజరు కావడం లేదు. కొన్నాళ్లు హీరోయిన్‌గా చేశాక రాశి బాగా వళ్లు చేసింది. అసలే ఈ మధ్య హీరోయిన్లంతా జీరో సైజు అంటూ ఎంతో నాజూకుగా కనబడుతుంటే తాను భారీ శరీరంతో పబ్లిక్‌గా దర్శనమివ్వలేక సతమతమవుతుంది. బాలనటిగా చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టిన రాశి కొన్ని ఇంజెక్షన్ల కారణంగానే ఒళ్లు చేసింది. ఈ మధ్య వచ్చిన లైపోసక్షన్ శస్త్రచికిత్స చేయించుకోమని ఆమె సన్నిహితులు సలహా యిస్తున్నా దానితో ఎలాంటి ఆపద వస్తుందోనని భయపడుతోందట రాశి. దేము డిచ్చిన అందాలను రెట్టింపు చేసుకోవాలంటే రాశిలా ఇబ్బందులు తప్పవేమో!

అనుష్కకు దిగులు



గడచిన ఏడాది ఆరు చిత్రాల్లో హీరోయిన్‌గా నటించిన అనుష్కకు కొత్త దిగులు పట్టుకొంది. ఈ యేడాది కోడిరామకృష్ణ దర్శకత్వంలో అరుంధతి పాత్ర ద్వారా ఆమె ప్రేక్షకులను పలుకరించనుంది. గ్లామర్‌డాల్‌గా దక్షిణాదిలో పేరు తెచ్చుకొన్న తనకు అరుంధతి పాత్ర తన గ్లామర్ హీరోయిన్ ముద్రను ఎక్కడ చెరిపేస్తుందో నన్న భయాన్ని వ్యక్తం చేస్తుంది. అయితే దర్శకుడు కోడి రామకృష్ణ మాత్రం తాను గతంలో అమ్మోరు చిత్రం ద్వారా రమ్యకృష్ణకు తెచ్చిన క్రేజ్‌ను గుర్తుచేస్తూ, అరుంధతిలో అనుష్క పాత్రకు అంతకు మించిన క్రేజ్ వస్తుందన్న భరోసా యిచ్చారట. నటికి నిర్వచనం కేవలం గ్లామర్ కాదని, నటన అని కూడా అనుష్క తెలుసుకొంటే బాగుంటుంది.

కొడుకుకోసం మహేష్‌బాబు త్యాగం



సూపర్‌స్టార్ కృష్ణ కుమారుడు మహేష్‌బాబుకు తెలుగు పరిశ్రమలో ఏ హీరోకు లేనంత మార్కెట్ వుంది. ఇంత డిమాండ్ వుండి గడచిన యేడాది అయన ఒక్క చిత్రంలో కూడా నటించక పోవడానికి కారణమేమిటన్న అనుమానం పలువురిలో వుంది. మంచి కథ దొరకలేదని, సరైన దర్శకుడు కుదరలేదని కొందరు చెబుతూ వచ్చారు. కానీ ఇవన్నీ నిజం కాదు. ఇటీవల మహేష్‌బాబు తన భార్యాబిడ్డలతో కలసి తరచూ చెన్నై - హైదరాబాద్‌ల మధ్య తిరిగారు తప్ప మరో పని చేయలేదు. కృష్ణ హీరోగా బిజీగా వుండే రోజుల్లో తన పిల్లల పట్ల శ్రద్ధ వహించలేదట. ఎంతసేపూ షూటింగ్స్‌తోనే కాలం గడిచిపోవడంతో నాన్న కోసం ఎదురుచూస్తూ నాన్న ప్రేమ పొందలేక బాధపడిన సంఘటనలు మహేష్‌కు గుర్తున్నాయట. తన బాల్యంలోని చేదు జ్ఞాపకాలు తన బిడ్డకు మిగల్చకూడదని కొన్నాళ్లు పూర్తి సమయం కుమారుడికి కేటాయించాలని మహేష్ బాబు షూటింగ్ వైపు చూడకుండా కుమారునితో గడుపుతున్నాడట.

సంగీతకు పెళ్లి



శివపుత్రుడు, పెళ్లాం ఊరెళితే చిత్రాల్లో మంచి నటనతో ప్రేక్షకులను ఆకట్టుకొన్న హీరోయిన్ సంగీత వచ్చే నెలలో పెళ్లి చేసుకోనుంది. ఇటీవల ఆమె నటించిన ఇంద్రజిత్ చిత్రం అంతగా ఆడకపోవడంతో ఆమె నిరాశ చెందింది. దక్షిణాదిలో మంచి గుర్తింపు కల్గిన గాయకుడు క్రిష్‌ను ఆమె పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకొన్నా అతని తల్లిదండ్రులు వ్యతిరేకించారు. అయితే అన్ని సమస్యలు సద్దుమణగడంతో ఆమె వివాహానికి దారి క్లియర్ అయ్యింది. పెళ్లయ్యాక ఆమె నటిస్తుందా లేదా అన్నది కాలమే సమాధానం చెప్పాలి.

మూడడుగులేని శశిరేఖా పరిణయం!



తెలుగు సినీదర్శకుల్లో కృష్ణవంశీకి ప్రత్యేక ముద్ర వుంది. గతంలో ఆయన తీసిన సిందూరం, నిన్నేపెళ్లాడతా, గులాబి, ఖడ్గం, అంతఃపురం చిత్రాలలో విభిన్నాంశాలను జనం మెచ్చేలా చిత్రీకరించాయన. తాజాగా కార్తికేయ క్రియేషన్స్ పతాకంపై ఆయన తీసిన శశిరేఖాపరిణయం ఆయన పాత చిత్రాల తరహాలో లేదు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అన్నీ కృష్ణవంశీనే. శశిరేఖాపరిణయం చిత్రకథ చిన్నది. విసుగని పించకుండా స్క్రీన్‌ప్లే నడపడంలో దర్శకుడు పూర్తిగా విఫలమయ్యాడు. అందువల్లే ఈ చిత్రాన్ని చూడను ఓపిక చేసుకోవాల్సింది. పాటలను అద్భుతంగా చిత్రీకరిస్తాడన్న పేరున్న కృష్ణవంశీ ఈ చిత్రంలో ఒక్కపాటను కూడా ప్రేక్షకులు మెచ్చేలా చిత్రీకరించలేకపోయాడు. సీతారామశాస్త్రి, అనంత శ్రీరామ్ సాహిత్యం, మణిశర్మ సంగీతం మామూలుగా వున్నాయి. ఎందువల్లో కథలో కృష్ణవంశీ కామెడీ ట్రాక్ లేకుండా చేశాడు. ఈ ప్రేమ కథా చిత్రంలో మనసును తాకే గొప్ప ప్రేమ సన్నివేశాలు లేవు. ఒక చోట హీరోయిన్ జెనీలియా మందుకొట్టి ఇంగ్లీషులో అమ్మానాబూతులు తిడుతుంది. కుటుంబ సమేతంగా ఈచిత్రానికి వెళ్లిన వారిని ఈ డైలాగులు ఇబ్బంది పెడతాయి. సెన్సార్ ఈ డైలాగులను ఎలా అనుమతించిందో? చందమామ చిత్రంలో మహిళలను ఆడపెత్తనం బోడి పెత్తనమంటూ తరచూ ఒక పాత్ర ద్వారా నిందించే కృష్ణవంశీ ఈ చిత్రంలో హీరోయిన్ చేత మగవాళ్లను తిట్టిస్తాడు. యూజ్‌లెస్ మొగుడైతే పెళ్లాన్ని వుద్యోగం చేయిస్తాడు. అమ్మాయిని మనసుతో గెలుచుకోవాలిరా; మేం ఇచ్చినంత జన్మలో మీకెవరు ఇస్తారురా డైలాగులు ఈ కోవలోనివే. టాక్సీడ్రైవర్‌గా ఒకే సన్నివేశంలో కనబడే ఎంఎస్ నారాయణ తాగుబోతుని కాదు... టాక్స్ పేయర్‌ని సంవత్సరానికి 1200కోట్లు మావల్లే ప్రభుత్వానికి వస్తుంది. వుద్యోగుల జీతాలు, కిలో రెండు రూపాయల బియ్యం పథకానికి మేమే పెట్టుబడిదారులమని చెప్పడం నవ్వు తెప్పిస్తుంది. ఈ చిత్రంలో విజయవాడ నగరం గొప్పతనం, గబ్బు తనాన్ని ఓచోట చర్చిస్తారు. చిత్రం ముగిసిపోయిందనుకొని ప్రేక్షకులు లేచివెళ్తున్న సమయంలో 'నిన్నే..నిన్నే' అంటూ పాటను పెట్టిన దర్శకుడిని ఏమనాలో అర్థం కాదు. చందమామ చిత్రం తరహాలోనే ఈ చిత్రంలోనూ ఆహుతిప్రసాద్‌కు గోదావరి జిల్లా యాస డైలాగులు పెట్టాడు. శశిరేఖా వరిణయంలో చెప్పుకోవాల్సింది తక్కువ మేకప్‌తో నటించిన హీరో తరుణ్, హీరోయిన్ జెనీలియాలను.

అల్లూరు రహీం

ఇక చిత్రకథలోనికి వెళ్తే బాబాయి (శివాజీరాజా) దగ్గర వుండి చదువుకొంటుండే శశిరేఖ (జెనీలియా)ను అత్యవసరంగా ఆమె తండ్రి తాతబ్బాయి (ఆహుతిప్రసాద్) అమలాపురం పిలిపిస్తాడు. రాత్రే పెళ్లంటాడు. అబ్బాయి అమెరికాలో బాగా సంపాదిస్తున్నాడంటాడు. ఇంతలో అబ్బాయి తండ్రి చలసాని గోపాలకృష్ణ (పరుచూరి గోపాలకృష్ణ) పెళ్లికుమార్తె ఇంటికొస్తాడు. కట్నం గట్రా పెద్దమొత్తంలో తీసుకొంటాడు. ఈ విషయం మేనమామ (సుబ్బరాజు) ద్వారా తెలుసుకొని శశిరేఖ కోటిరూపాయల నగలు వంటిపై ధరించి పారిపోతుంది. బస్టాండ్‌లో ఆమె ఆనంద్ (తరుణ్)ను ఢీకొడుతుంది. అతని బైక్ ఎక్కి పారిపోతూ తన తండ్రి పంపిన మనుషుల నుంచి తప్పించుకోను గోదావరిలో దూకుతుంది. ఈత రాకపోయినా శశిరేఖ కోసం ఆనంద్ గోదావరిలో దూకుతాడు. ఏడు వారాల నగలతో వున్న శశిరేఖను టీచరంటూ గీతాసింగ్ బురిడీ కొట్టించి వాటిని పట్టుకెళ్తుంది. ఆనంద్ వల్లే ఇదంతా జరిగిందని శశిరేఖ అతన్ని నిందిస్తుంది. తన నగలు తెచ్చిచ్చే వరకు తనతోనే ఆనంద్‌ను వుండమంటుంది. ఆనంద్ అసలు పేరు అభిమన్యు. శశిరేఖను పెళ్లి చేసుకోవాలనుకొంది అతడే. కాని ఈ విషయం శశిరేఖకు చెబితే తన తండ్రి గతంలో చేసిన చర్యల మూలంగా అసహ్యించుకొంటుందని ఆమె వెంటే తిరుగుతుంటాడు. హైదరాబాద్‌లోని స్నేహితురాలి వద్దకు వెళ్లాలని ఒక లారీలో బయలుదేరే శశిరేఖ, అభిమన్యులు అనూహ్యపరిస్థితుల్లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శకుల గుంపుతో కలుస్తారు. ఈ సందర్భంగా జరిగే లాఠీఛార్జిలో శశిరేఖ తలకు తీవ్ర రక్తస్రావమవుతుంది. ఆటోలో ఆమెను అభిమన్యు హాస్పిటల్‌కు తరలిస్తుండగా తానింక బ్రతకనంటూ తన ప్రేమను వెల్లడిస్తుంది. చివరికి శశిరేఖకు అసలు విషయం తెలుస్తుంది. పెద్దల సమక్షంలో శశిరేఖ, అభిమన్యుల వివాహం జరగడంతో చిత్రం ముగుస్తుంది.

చాలా రోజుల తర్వాత తెరపై కనపడ్డ వరుచూరి గోపాలకృష్ణ లాయర్ పాత్రలో అదరగొట్టేశాడు. జెనీలియాకు యువతీ, యువకుల్లో వుండే క్రేజ్ శశిరేఖాపరిణయంతో తగ్గిందనాలి.

జిల్లారైతు
పొగతోట, నెల్లూరు - 524 001.
ప్రకటనలకు
98489 66163
98489 66165
చందాలకు
98489 66190

సింహపురిలో సర్వాంగ సుందర కళ్యాణ మండపం - స్వర్ణవేదిక!

నెల్లూరు పోలీసాఫీసురోడ్డులోని స్వర్ణవేదిక ఏసి కళ్యాణ మండపంలో కాలుపెట్టినవారు సంభ్రమాశ్చర్యాలకు లోనౌతారు. మండపం అందచందాలు, సౌకర్యాలు అందరి మనసులు దోస్తాయి.

వివాహ కార్యక్రమాలను, పెళ్ళి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకొనేందుకు ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహిస్తుంటారు. తమ అభిరుచికి తగినట్లుగా ఏర్పాటు చేసి వుండే కళ్యాణ మండపాలలో పెళ్ళి చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ పరిస్థితులలో నగరంలో పలు కళ్యాణ మండపాలు వున్నా, కెవిఆర్ పెట్రోల్‌బంకు వద్ద గల స్వర్ణవేదిక మాత్రం పలువురిని ఆకట్టుకొంటున్నది. సర్వాంగ సుందరంగా, కొత్త సొబగులతో ముస్తాబైన స్వర్ణవేదికలో అడుగడుగునా చక్కని హంగులు, ఖరీదైన లైటింగ్, ఇంటీరియర్ డిజైన్లతో చూడచక్కగా వుంటుంది. ఖరీదైన మార్బుల్ ఫ్లోరింగ్, విశాలమైన హాలులో అంతే ఖరీదైన డిజైన్లతో ప్రముఖ కళ్యాణమండపంగా పేరు గడించింది. పార్కింగ్ సదుపాయం కల్గి వుండడంతోపాటు కళ్యాణమండపం సెంట్రలైజ్డ్ ఎసి కల్గివుండడం మరో ప్రత్యేకత. ఒక్క కళ్యాణ వేదిక, హాలు మాత్రమే కాకుండా డైనింగ్ హాలుకు సైతం ఎసి వుంది. సాధారణంగా డైనింగ్ హాలులో ఎలాంటి హంగులు వుండవు. మిగతా కళ్యాణమండపాలకు భిన్నంగా స్వర్ణవేదికలో మాత్రం డైనింగ్ హాలు రూఫ్ ఖరీదైన డిజైన్లతో, చక్కని లైటింగ్‌తో



కాంతులీనుతూ వుండడం విశేషం. నగిషీలు చెక్కబడిన టేకు తలుపులు, వధూవరుల కోసం 4 ఏసి గదులు, మరో 3 నాన్ ఏసి గదులు వున్నాయి. ఇవే కాకుండా కళ్యాణమండపం ఆవరణలోనే మరో గెస్ట్‌హౌస్ వుంది. 7వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటైన స్వర్ణవేదిక నగరంలోనే ప్రముఖ కళ్యాణ వేదికగా పేరు పొందింది. దీని నిర్వాహకుడు రాజా శ్రీనివాసరావుది ఆత్మకూరు మండలం ఎఎస్‌పేట గ్రామం. ఆయన తండ్రి రాజా దొరస్వామి హోల్‌సేల్ వస్త్ర వ్యాపారం చేసేవారు. వారి కుటుంబం 1964లో నెల్లూరు వచ్చింది. 1980లో మొదటగా లక్ష్మీ హైరర్స్‌ను స్థాపించారు. 1987లో తండ్రి మరణానంతరం వ్యాపార బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు నర్తికి సెంటర్‌లో రాజా ఫర్నీచర్‌ను స్థాపించారు. కళ్యాణ మండపం నిర్మించాలన్న ఆలోచనకు వచ్చిన ఆయన ఇప్పటి వరకు నెల్లూరులో లేనివిధంగా అన్ని హంగులతో విజయవాడకు చెందిన మిత్రుడు రాజశేఖర్, బావగారైన నూకల శేషయ్య గుప్త, సోదరులు మల్లికార్జున రావు, హజరత్‌బాబులను కలుపుకొని 2007 జనవరి 21న స్వర్ణవేదికను నిర్మించారు. ఈ కళ్యాణమండపంలో ఇప్పటి వరకు వందలాది పెళ్లిళ్లు జరిగి నేడు పలువురి మన్ననలు అందుకొంటున్నది.

ద్వితీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు

21-01-2009

స్వర్ణవేదిక A/c కళ్యాణ మండపము

పోలీస్ ఆఫీస్‌రోడ్డు, కస్తూరిబా కళాక్షేత్రం ఎదురుగా నెల్లూరు -3. ఫోన్ : 2300400



మా స్వర్ణ వేదిక కళ్యాణ మండపం నందు
ఒక్కటైన నూతన వధూవరులకు
కొత్త తల్లిదండ్రులకు మరియు
మాకు సహాయ సహకారాలు
అందిస్తూ మమ్మల్ని ఆదరిస్తున్న
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మా హృదయపూర్వక కృతజ్ఞతలు



రాజా శ్రీనివాసరావు



రాజా మల్లిఖార్జునరావు



రాజా హజరత్‌బాబు



చందలూరి రాజశేఖర్



నూకల శేషయ్యగుప్త



ఎన్.శివరామకుమార్

శుభాకాంక్షలతో...



రవి



రాము

తోకల ఫ్లవర్ డెకరేషన్స్

స్వర్ణ వేదిక కళ్యాణమండపం, ఏసీ : 98491 70808, 94400 46129.



బిస్మాయిల్

K.G.N. ఎలక్ట్రికల్ డెకరేషన్

స్వర్ణ వేదిక కళ్యాణమండపం, ఏసీ : 93471 01136



మల్లి



శరత్

MALLI SARATH తిరుమల స్టైల్స్

ఫంక్షన్‌హాల్, నెల్లూరు. ఏసీ : 99856 06073, 99852 77719

తలుపులు మూత

మొదటి పేజీ కొరవ

వడం రాజశేఖరరెడ్డికి ఇష్టం లేదు. రాష్ట్ర విభజనకు మొదట నుంచి ఆయన విముఖుడు. అందువల్ల చాలా సమస్యలు వస్తాయని, ప్రజాజీవనం చిందరవందర అవుతుందని ఆయన నమ్మకం. టిఆర్ఎస్‌తో ఎన్నికల పొత్తు పెట్టుకోవాలంటే, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు స్పష్టంగా హామీ ఇవ్వాలి. జాతీయ పార్టీగా ఒకసారి అటువంటి మాట ఇచ్చిన తర్వాత వెనక్కువెళ్లడం అసాధ్యం. రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేశాడన్న అపకీర్తి మూట కట్టుకోవడం కంటే, అధికారాన్ని వదలుకోవడం ఉత్తమమన్న భావనతోనే ఇంత మొండిగా తెలంగాణా సీనియర్ల గోల పెడచెవిన పెట్టాడని చెప్తున్నారు. ఆయన దృఢ వైఖరి వల్ల తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు ప్రస్తుతానికి తలుపులు మూత పడినట్లే లెక్క.

తెలంగాణాలో 119 శాసన సభ స్థానాలున్నాయి. అందులో రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ సిటీ పరిధిలో 26 సీట్లున్నాయి. ఈ రెండు చోట్ల తెలంగాణా సెంటిమెంట్ లేదన్నది సర్వజనాభిప్రాయం. అంటే దాదాపు 90 సీట్లలో కాంగ్రెస్ ఏటికి ఎదురీత ఈదాలన్న మాట. ఇన్ని సీట్లలో ప్రమాదం వుందని తెలుస్తూనే వున్నా ముఖ్యమంత్రిలో మాత్రం ధైర్యం సడలడం లేదు. కోస్తా ఆంధ్ర, రాయలసీమ జిల్లాలలో తన ప్రభుత్వం పట్ల ప్రజలలో వున్న సానుకూలత దృష్ట్యా కనీసం 110 స్థానాలు గెలుచుకొంటామని; తెలంగాణా ప్రాంతంలో ఒక పాతిక సీట్లు నెగ్గినా ఏదో ఒక పార్టీ సహకారంతో అధికారం చేపట్ట వచ్చునని ఆశిస్తున్నాడట ముఖ్యమంత్రి.

చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ వల్ల ఏర్పడబోయే ముక్కోణపు పోటీలే తాను ఆశించిన స్థానాలకంటే అధికంగా గెలిపిస్తాయని అంచనా వేస్తున్నాడు. ప్రభుత్వ వ్యతిరేకత ఓట్లను చిరంజీవి, తెలుగుదేశం పంచుకొంటాయి కాబట్టి, కాంగ్రెస్‌కు ఢోకా వుండదని నమ్ముతున్నాడు. ఆయన ఆశలు, అంచనాల మీద కాంగ్రెస్‌వాదులకే నమ్మకం కలగడం లేదు. కానీ వారు చేయగలిగింది ఏదీ లేదు. ఢిల్లీలో వారి గోడు వినిపించుకొనేవారు ఒక్కరు కూడా లేరు. అధిష్టాన దేవతలకు వైఎస్ మీద అంత గుడ్డి నమ్మకం వుంది.

కూలిపోతున్న కాంగ్రెస్

4వ పేజీ కొరవ

బాగుండునసే కోరిక వ్యక్తం చేస్తున్నారాయన. కానీ ఇప్పటికే అక్కడ కుమ్ములాట అధికంగా వుంది కాబట్టి, ఆయన మాట విస్పించుకొనే వారు కనిపించడం లేదు. ఉదయగిరిలోకి కొండాపురం వర్గి చేరడం మేకపాటి శేఖర రెడ్డిని భయపెడుతున్నది. సాంప్రదాయకంగా తెలుగుదేశం ప్రాబల్యం కల్గిన మండలం అది. కాంగ్రెస్ పట్టు వున్న మర్రిపాడు వెళ్లిపోయింది. రెండు రకాల ఫైనస్‌లతో గెలిచేది ఎట్లా అన్నది ఆయన భయం. ఉదయగిరిలో ఒక టిసి అభ్యర్థిని ఎంపిక చేయాలన్న వాదన ఒకటి వినపడుతున్నది. మాజీ జివ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్ గోరి దగ్గర నక్క వలె కాచుకొని వున్నాడు. విసి అంటే, చాలు నేనున్నానంటూ పైకి లేస్తున్నాడు.

ఆదాల ప్రభాకరరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిల మధ్య; మాగుంట పార్వతమ్మ, కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి మధ్య; కాకాణి గోవర్ధనరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి మధ్య; నెలవల సుబ్రహ్మణ్యం, స్థానిక రెడ్డి ప్రముఖుల మధ్య; పట్రా ప్రకాశరావు, ఎల్లసిరి గోపాలరెడ్డిల మధ్య ఒద్దిక కుదిరితే తప్ప ఈసారి ఆయా నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఎన్నికల బండి సాఫీగా నడిచే సూచన కనిపించడం లేదు. ముఖ్యమంత్రి అనుకొన్నట్లు నలుగురు ఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఎగనామం పెడితే కొత్తగా వచ్చేవారు ఎవరు అన్నది ఇంకా పెద్ద ప్రశ్న. పాతవారి నుంచి వచ్చే ప్రతి ఘటన తట్టుకొని రంగంలో నిలబడే యోధులను వెతికిపట్టాలి. ముఖ్యమంత్రికి పెద్ద సంకటమే పాపం.

బెల్టు షాపులు

6వ పేజీ కొరవ

వ్యాపారులకు అండదండలు అందిస్తూ బెల్టుషాపులను నిర్వహించుకొనేందుకు మద్దతు తెలుపుతుండడంతో వ్యాపారులు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. తక్షణం అధికారులు బెల్టుషాపులను తొలగించకపోతే తాము ప్రత్యక్ష చర్యలకు పూనుకొంటామని హెచ్చరించారు.

రుణాలు ఇవ్వకుంటే ఎలా?

బ్యాంకు అధికారుల తీరుతో విసిగిపోయిన రైతులు బ్యాంకును చుట్టుముట్టిన సంఘటన చిట్టమూరులో జరిగింది. అర్హులైన వారికి సిండికేట్ బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వడంలేదని, ఎన్నిసార్లు తిరిగినా ఇదేతీరని మండలంలోని పలువురు రైతులు ఆగ్రహిస్తున్నారు. తిరిగి తిరిగి విసుగు చెందిన రైతులు 9వ తేది సాయంత్రం బ్యాంకు వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో కొంత ఉద్రిక్తత ఏర్పడింది. ఈ సంఘటనతో బ్యాంకు సిబ్బంది ఉలిక్కిపడ్డారు. బ్యాంకు అధికారులు వచ్చి రైతులను శాంతింపజేయాలని ప్రయత్నించినా వారు వినలేదు. రోజుల తరబడి బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా తమను పట్టించుకోకుండా తెల్లచొక్కాలు, కండువాలు వేసుకొని వచ్చేవారికి, పలుకుబడిగల వారికి మాత్రం క్షణాల్లో రుణాలు ఇస్తున్నారని తీవ్రంగా ఆరోపణలు చేశారు. రుణాలు సకాలంలో, తంచనుగా చెల్లించే రైతులకు మొండిచేయి చూపుతూ అధికారపార్టీ అండదండలుండే వారికి ఇవ్వడంపై వారు మండిపడ్డారు. బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నా తమ గురించి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో రైతులు బ్యాంకు వద్దకు చేరుకోవడంతో బ్యాంకు అధికారులు వారి వద్దకు వచ్చి సచ్చచెప్పేందుకు ప్రయత్నించారు. పోలీసులు అక్కడకు చేరుకొని రైతులను శాంతింపజేశారు. రుణాలు ఇవ్వడంలో తమకేమీ పక్షపాతం లేదని, అందరికీ అందజేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు వెనక్కు తగ్గారు.

రుణాలిప్పిస్తామని కుచ్చుటోపి

స్వచ్ఛందసంస్థ పేరుతో స్వల్ప వడ్డీకి రుణాలు అందిస్తామని చెప్పి పలువురు మహిళలకు టోకరా వేసిన ఓ సంస్థ నిర్వాకం విడవలూరు మండలంలో బయటపడింది. బెంగుళూరుకు చెందిన వ్యక్తులు కొందరు తమను తాము స్వచ్ఛంద సంస్థ సభ్యులుగా పరిచయం చేసుకొని చౌకచర్ల, అరుంధతీయవాడలోని మహిళలను కలుసుకొని 1500 రూపాయలు చెల్లించినట్లయితే 40 వేల రూపాయలను రుణంగా ఇస్తామని నమ్మబలికారు. అదేగ్రామానికి చెందిన దువ్వూరు రమణమ్మ ఆ సంస్థ తరపున స్థానికంగా వుండే మహిళల చేత 1500 లెక్కన వసూలు చేసింది. తాను 1500 వందలు చెల్లించానని తనకు ఆ సంస్థ వారు 40వేల రూపాయల చెక్కును పంపారని యుటిఐ బ్యాంకుకు చెందిన చెక్కును చూపించడంతో పలువురు మహిళలు ఆశపడ్డారు. 21 మందికి పైగా మహిళలు తలా 1500 రూపాయల వంతున రమణమ్మకు చెల్లించారు. అయితే ఎంతకాలం గడిచినా 40వేల రూపాయల రుణ సహాయం అందకపోవడంతో రమణమ్మను నిలదీయడంతో తనకేమీ సంబంధం లేదని చెప్పడంతో నిండా మునిగామని గ్రహించిన మహిళలు విడవలూరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కూలీనాలీ చేసుకొని జీవించే తాము పెద్ద మొత్తంలో డబ్బు అందుతుందన్న ఆశతో తండలకు డబ్బులు తీసుకొని చెల్లిస్తే దగా చేశారని వారు వాపోతున్నారు.

మూణ్ణాళ్లకే దెబ్బతిన్న రోడ్డు!

నాలుగు గ్రామాలకు సౌకర్యంగా వుంటుందని రోడ్డు మంజూరు చేస్తే అది నిర్మాణం జరిగినా మూణ్ణాళ్ల ముచ్చట అయిన పరిస్థితిని చూసి ప్రయాణీకులు వాపోతున్న పరిస్థితి అనంతసాగరం మండలంలో జరిగింది. మండలంలోని ఆత్మకూరు – సోమశిల మార్గంలో పాతదేవరాయపల్లె నుంచి వెంగంపల్లి మీదుగా ఆమని చిరువెళ్ల గ్రామం వరకు రోడ్డును నిర్మించారు. మొత్తం 5.6 కిలోమీటర్ల పొడవునా ఈ రోడ్డు నిర్మాణానికి 15.62 లక్షలతో ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన క్రింద పంచాయితీరాజ్ శాఖ నిధులు మంజూరు చేసింది. పనులను చేపట్టిన కాంట్రాక్టర్ నాశిరకంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంతో రోడ్డు పూర్తయిన కొద్దిరోజులకే పూర్తిగా దెబ్బతినింది. కల్వర్టులది అదే పరిస్థితి. క్రొత్తగా వేసిన రోడ్డని ఎవరన్నా చెబితే నమ్మలేనంతగా ఆ రోడ్డు దారుణంగా ధ్వంసమైపోయిందంటే ఎంత నాశిరకంగా పనులు చేపట్టారో తెలుస్తున్నది.

కారకులెవరు?

8వ పేజీ కొరవ

వుంది. అత్యవసరచికిత్సకు పెద్దాసుపత్రికి తరలించను సూపరింటెండెంట్ అనుమతి ఇవ్వాల్సి రావడంతో ఖైదీల ప్రాణంపైకి వస్తున్నది. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఖైదీలవట్ల జైలు సూపరింటెండెంట్, సిబ్బంది మానవతా దృక్పథంతో వ్యవహరించేలా చర్యలు తీసుకోవాల్సి వుంది.



జిల్లా రెవిన్యూ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికల సందర్భంగా నెల్లూరు కలెక్టరేట్ ఆవరణలో హడావుడి.

తిరగబడిన రైతులు

6వ పేజీ కొరవ

సాగుచేసుకొంటున్న స్థలాన్ని అధికారులు జెసిబిలు తెచ్చి చదును చేయించాలని చూడడంతో ప్రజలు తిరగబడ్డారు. సెంటు భూమి కూడా లేని మేము ఊరి ప్రక్కనే వున్న అడవిలాంటి పొలాన్ని చదును చేసుకొని సాగుచేసుకొంటున్నాం. నోటి వరకు వచ్చిన పంటను నేలపాలు చేస్తుంటే చూస్తూ ఊరుకొనేదిలేదని, ప్రాణాలైనా అర్పించి భూమిని కాపాడు కొంటామని తీవ్రంగా హెచ్చరించారు. రెవిన్యూ అధికారులు పోలీస్ బలగాలతో వచ్చినా రైతులు శాంతించలేదు. ఒక దశలో ఉద్రిక్తత తలెత్తి పోలీసులపై దాడి చేసేందుకు సిద్ధమవడంతో వెనుదిరిగిన పోలీసులు, ప్రక్కరోజు దాడికి యత్నించారంటూ కొందరిని అరెస్టు చేశారు. స్థలం వివాదం ఉద్రిక్తతకు దారి తీయడంతో మంత్రి రాజ్యలక్ష్మి శంకుస్థాపన కార్యక్రమాన్ని వాయిదా వేసుకొన్నారు.

గ్రామీణప్రాంత రోడ్లు

8వ పేజీ కొరవ

పూర్తిగా, మరో నలభై గ్రామాల రోడ్లు ఓ మోస్తరుగా దెబ్బతినిపోయి వున్నాయి. సునామి తాకిడి రోజుల నుంచి రోడ్లకు మరమ్మత్తులు చేయకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాలకు పోవడమే కష్టంగా పరిణమించింది. రేపటి అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల పర్యటనల్లో అధికారపార్టీ నాయకులు రోడ్ల మూలంగా సమస్యలు ఎదుర్కోవడం ఖాయం.

నాజ్ డైమండ్స్

4వ పేజీ కొరవ

గత ఎగ్జిబిషన్స్‌కు భిన్నంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన అపురూప పురాతనమైన ఆభరణాలను ఈ ప్రదర్శనలో వుంచుతున్నారు. 100 సంవత్సరాల నుంచి 400 సంవత్సరాల నాటి ఆభరణాలు ఇందులో వున్నాయి. శివపార్వతుల డాలర్, ముక్కంటి నేత్రాల నుంచి జాలువారినవిగా భావించే రుద్రాక్షలతో చేసిన హారాలున్నాయి. లక్ష్మీనరసింహస్వామి, గజలక్ష్మి, మధుర మీనాక్షి, గోకుల బృందావనంలో గోమాతతో మురళీకృష్ణుడి హారం, కాళీయమర్ధనం చేసిన కృష్ణావతారం ఎన్నెన్నో సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే ఆభరణాలు కొలువుదీరి వున్నాయి. వీటిలో ప్రముఖంగా చెప్పుకోవలసింది అతి పెద్ద కుంకుమ భరిణ. చతురస్రాకారంలో వున్న ఈ భరిణలో అష్టముఖాలు కల్గిన వినాయకుడు, మూతపై శివపార్వతుల ప్రతిమలు వున్నాయి.

చిల్లర భలే కొరత

9వ పేజీ కొరవ

బీద రవిచంద్ర జన్మదినవేడుకలను తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ 11 తేది నెల్లూరులో ఘనంగా జరిపింది. ఈ సందర్భంగా ప్రగతి చారిటీస్‌లోని మానసిక వికలాంగుల చేత కేక్ కట్ చేయించి వారికి పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడు డివి కృష్ణయాదవ్ మాట్లాడుతూ స్థోమత వున్నవాళ్ల జన్మదినాలు పేదలు, ఏదో ఒక రుగ్మత వున్నవారి సమక్షంలో జరిపితే వారికి కాద్దోగొప్పో వుపయోగపడుతుందన్న ధ్యేయంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు.

పారిశుద్ధ్యం పాతరే

6వ పేజీ కొరవ

లయంలో దుమ్ముకొట్టుకొనిపోయి వుంది. ఎవరైనా ప్రజాప్రతినిధులు, అధికార్లు వస్తున్నప్పుడు తప్ప పారిశుధ్యం గురించి పట్టించుకొనే నాధుడే కరువయ్యాడని స్థానికులు వాపోతున్నారు.

తగ్గిన పండుగ కళ

8వ పేజీ కొరవ

తాటాకులతో వేసే భోగిమంటల వెలుగులు మసకబారిపోతున్నాయి. పల్లెల్లోనే ఇలాంటి మార్పులు రావడంతో ఇక పట్టణాలు, నగరాల సంగతి చెప్పనవసరం లేదు. నిత్యావసరవస్తువులు, కూరగాయలు, బియ్యం, చికెన్, మటన్, చేపలు చివరికి కోడిగ్రుడ్ల ధరలూ పెరిగిపోవడంతో సామాన్య, మధ్యతర గతీయులు అంతంత మాత్రంగానే పెద్ద పండుగ చేసుకోక తప్పడం లేదు.


పాలస్తీనా

8వ పేజీ కొరవ

వెంట వెళ్తున్న భక్తులను మైకులలో పిలిచి మరీ చక్కని వంటకాలతో బేబుల్ భోజనం పెట్టారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ప్రారంభించారు. స్వర్ణవేదిక అధినేతలు రాజా శ్రీనివాసరావు, మల్లిఖార్జునరావు, హజరత్‌బాబు, నూకలశేషయ్య గుప్త, కార్పొరేటర్లు భానుశ్రీ, పిండి సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వంద రూపాయలకు వంటింటికి సరకుల పథకం బ్రహ్మాండం!

సినీరంగంలో ముప్పైపైచిలుకు సినిమాలతో మెగాస్టార్‌గా వెలుగొందిన చిరంజీవి ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో రాజకీయాలలోకి ప్రవేశించి ప్రజారాజ్యం పార్టీని స్థాపించి రాష్ట్రంలో మిగతా రాజకీయపక్షాలకు చెమటలు పట్టిస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాలలో ప్రజా అంకిత యాత్రల పేరుతో పర్యటనలు చేస్తున్న చిరంజీవి నెల్లూరుజిల్లా పర్యటన సందర్భంగా 100 రూపాయలకే వంటింటి సరుకుల పథకాన్ని ప్రకటించడం ప్రజల్లో సంచలనం కల్గించింది. 25 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, నూనె కిలో, అరకిలో చింతపండు, కిలో ఉప్పు వందరూపాయలకే నెలనెలా ప్రతి పేదవానికి అందివ్వడం తన లక్ష్యమని ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు చిరంజీవి. తాను ప్రజలను ఆకట్టుకొనేందుకు ఈ పథకాన్ని ప్రకటించడం లేదని పేదవాడు ఆకలితో అలమటించకుండా, ఆహారాన్ని తీసుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రకటించానని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా దీనిని నెల్లూరు, కర్నూలు తదితర ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా చేపట్టనున్నట్లు వివరించారు. నిపుణులతో చర్చించిన మీదటే ఈ 100 రూపాయలకే వంట సరుకుల పథకాన్ని ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత చేపట్టనున్నట్లు చెప్పారు. చిరంజీవి చెప్పిన పథకం విన్న ప్రభుత్వం, ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. గతంలో ఎన్‌టిఆర్ రెండు రూపాయలకే కిలోబియ్యాన్ని ప్రకటించి, ఆ విధంగానే అందజేశారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ పథకాన్ని రద్దు చేయగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టి ప్రజలను ఆకట్టుకొన్నారు. దీంతో పాటు పింఛన్లు, ఆరోగ్యశ్రీ, ఉచితవిద్య, ఉచిత కరెంటు పథకాలను ప్రవేశపెట్టి వున్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తాము అధికారంలోకి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి ధీటుగా ప్రజారక్షక పథకాలను ప్రవేశపెడుతున్నట్లు చెప్పున్నారు. చిరంజీవి ప్రకటించిన 100 రూపాయల వంటింటి సరుకుల పథకం, ఇతర పార్టీల పథకాలపై వివిధ వర్గాల ప్రజల అభిప్రాయాలు దిగువ విధంగా వున్నాయి.



నెల్లూరులో వందకే వంటింటి సరకులను అందజేస్తున్న ప్రజారాజ్యం పార్టీ నేతలు.

ప్రజా పథకం!

పలువురు నాయకులు, పార్టీలవారు రకరకాల ప్రజాకర్షక పథకాలను ప్రవేశపెట్టి వున్నారు. కానీ చిరంజీవి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తానని చెప్తున్న వందరూపాయలకు వంట



సామానుల పథకం చాలా గొప్పది. దీని వలన ప్రతి ఒక్కరూ కడుపునిండా తినగల్గుతారు. ఆకలిమంటలు తీరుతాయి. ఇలాంటివి మరిన్నిటిని ప్రకటించి ప్రజల అభిమానం చూరగొనాలి.

షాహీనా, నెల్లూరు.



ఎంతో ఉపయోగం!

నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్న తరుణంలో వందరూపాయలకే వంట సరుకును అందజేస్తానని చిరంజీవి ప్రకటించడం సంతోషంగా వుంది. 25 కేజీల బియ్యం, కిలోనూనె, అరకిలో చింతపండు, కిలో ఉప్పు, కిలో కందిపప్పులను ఇస్తానని చిరంజీవి చెప్పడం పేదప్రజలకు ఎంతో ఉపయోగంగా వుంటుంది. దీని వలన పేదవారు కడుపు నింపుకొనేందుకు అవకాశం కల్గుతుంది. ప్రజల కడుపు నింపే పథకాలే మేలు చేస్తాయి.

నారాయణమ్మ, నెల్లూరు.

రోజూ పండగే!

వంద రూపాయలకే వంట సామానులను అందజేస్తానని ప్రజారాజ్యం పార్టీ అధినేత చిరంజీవి చెప్పడం పేద ప్రజానీకానికి వరం లాంటిది. పెరిగిన ధరలతో తినడానికి ఇబ్బందిపడే



పరిస్థితులలో వందరూపాయలకు కందిపప్పు, చింతపండు, బియ్యం, ఉప్పు ఇవ్వడం నిజంగా అభినందనీయం. ఈ పథకం అమల్లోకి వచ్చిన రోజు నుంచి రోజూ పండుగే అందరికీ.


సుమతి, నెల్లూరు.



సంక్రాంతి సంబరం 2009

స్వర్ణభారత్ ట్రస్ట్
వెంకటాచలం.





మన సంస్కృతి - మన పండుగ
సంక్రాంతి సంబరం
17 జనవరి మ॥ 2.30 గం॥లకు

ముఖ్య అతిథి
శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్
గౌ॥ ముఖ్యమంత్రి - మధ్యప్రదేశ్

సభాధ్యక్షులు
శ్రీ ఎం. వెంకయ్యనాయుడు
పార్లమెంట్ సభ్యులు

ఆత్మీయ అతిథులు


శ్రీ మాగంటి రాజేంద్ర ప్రసాద్
చైర్మన్, స్వర్ణభారత్ ట్రస్ట్


శ్రీ ఆర్.ఎస్. రెడ్డి
చైర్మన్: ఆంధ్రాబ్యాంక్


శ్రీ కె. రాఘవేంద్రరావు
ప్రముఖ దర్శకులు


శ్రీ ఎం. మురళీమోహన్
ప్రముఖ నటులు


శ్రీమతి ఊర్వశి శారద
ప్రముఖ నటీమణి, మాజీ ఎం.పి.

సభానిర్వహణ

శ్రీ ఏ.వి.యస్
ప్రముఖ హాస్య నటులు



స్వర్ణభారత్ - మాగంటి ఫౌండేషన్
దిక్రమ సింహపురి యువతకు అందిస్తున్న మరో కానుక.

నిరుద్యోగ యువతకు సివిల్, మెకానికల్, ఫాబ్రికేషన్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఐ.టి., హ్యాండ్ ఎంబ్రాయిడరీ, టైలరింగ్, హాస్పిటాలిటీ లాంటి వివిధ రంగాలలో ఉచిత సాంకేతిక శిక్షణ ఇచ్చి, స్వయం ఉపాధితో పాటు వివిధ సంస్థలలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు

సాంకేతిక శిక్షణా సంస్థ
భూమి పూజ
జనవరి 17 2009.

డా॥ గోపీచంద్ మన్నం
ప్రముఖ చిన్న పిల్లల గుండె స్పెషలిస్ట్ & పీడియాట్రిక్ సర్జన్, హైదరాబాద్

సాంస్కృతిక సంధ్య
ప్రముఖ సినీ నటి, నటులచే హాస్యవల్లరి
చంద్ర మోహన్, గీతాంజలి, అనంత్, గొల్లపూడి, దేవసేన, గీతా సింగ్, రవి, జయేంద్ర, కిరణ్ కుమార్, గుండు హనుమంతరావు, జయలలిత

• స్వామి వివేకానంద వ్యాసరచన పోటీ విజేతలకు, ముగ్గుల పోటీ విజేతలకు బహుమతి ప్రధానం.
• ఉపాధి శిక్షణ సంస్థ విద్యార్థులకు సర్టిఫికేట్ల ప్రధానం.

గుండె, కిడ్నీ మరియు కీళ్ళు, ఎముకల
ఉచిత వైద్యశిబిరం
జనవరి 17, ఉ॥ 9గంటల నుండి మ॥ 2గంటల వరకు ట్రస్ట్ ఆవరణలో మరియు వాని బృందం

డా॥ సి. రాజశేఖర్ రెడ్డి
కీళ్ళు, ఎముకలు వ్యాధి నిపుణులు
విజయ హాస్పిటల్ - చెన్నై

మాగంటి రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి — అందరికీ ఆహ్వానం — వి. దీపా వెంకట్, ట్రస్టీ

సాక్షికి ఎబిసి షాక్!

ప్రకటనలు పొందేందుకు అవసరమైన లార్జెస్ట్ సర్కులేటెడ్ సర్టిఫికేట్ ఇవ్వను ఎబిసి సంస్థ మెలికి పెట్టింది.

వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ ప్రతిష్టను పణంగా పెట్టి నడుపు తున్న సాక్షి దినపత్రికను చావు దెబ్బ తీసింది ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్కులేషన్ సంస్థ. దీన్ని ఎబిసి అని పిలుస్తారు. ఏ పత్రికకైనా, అది అమ్మే కాపీల సంఖ్యను నిర్ధారించవలసింది ఈ సంస్థ మాత్రమే. వారు ఆ సర్టిఫికేట్ ఇస్తే తప్ప కార్పొరేట్ కంపెనీలు ప్రకటనలు ఇవ్వవు. లార్జెస్ట్ సర్కులేటెడ్ డైలీ అనే సర్టిఫికేట్ ఏ పత్రికకు వుంటే, దానికి మాత్రమే ప్రకటనలు ఇస్తారు. ఇప్పటివరకు తెలుగులో ఈనాడు లార్జెస్ట్ సర్కులేటెడ్ డైలీగా వుంది.

ఆ ఘనతకు ఈనాడును దూరం చేయాలన్నది వైఎస్ పట్టుదల. అందు కోసం, ఈనాడు కంటే లక్ష కాపీలు అధికంగా, 13లక్షల ప్రతులు ప్రతిరోజు ముద్రించి పంపిణీ చేస్తున్నారు. ఒక్క పత్రిక అమ్ము వేసి, పాఠకుడికి చేర్చడానికి పన్నెండు రూపాయల వరకు ఖర్చు అవుతున్నదట. దాదాపు 30 పేజీలు, అన్నిటిలో రంగులు వంటి ఆడంబరాల వల్ల ఇంత ఖర్చు. ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి వంటి పత్రికల ముద్రణ ఖర్చు ఒక కాపీకి ఆరేడు రూపాయలు దాటదు. ఆడంబరాలకు పోవడం, ఈనాడు కంటే ఒక లక్ష కాపీలైనా ఎక్కువ వుండాలనే పట్టుదల వహించడం వల్ల సాక్షి దినపత్రిక ప్రచురణకు రోజుకు కోటి యాభై లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టవలసి వస్తున్నది. పత్రిక అమ్మకం ధర కేవలం రెండు రూపాయలు. అందులో సగభాగం, ఏజెంట్ కమీషన్ క్రింద పోతుంది. బుక్‌స్టాల్స్‌లో అమ్మకానికి ఇచ్చే కాపీలలో కనీసం 20శాతం అమ్ముడు పోకుండా వెనక్కు తిరిగి వస్తాయి. ఈ లెక్కన ఒక కాపీ అమ్మితే సాక్షికి వచ్చే మొత్తం కేవలం అర్ధ రూపాయి మాత్రమే; కానీ ఖర్చు 12 రూపాయలు. అడ్వర్టయిజ్‌మెంట్ రాబడి ద్వారా మాత్రమే ఈ నష్టం పూడ్చుకోవాలి. అందుకు లార్జెస్ట్ సర్కులేటెడ్ అనే ఎబిసి సంస్థ సర్టిఫికేట్ తప్పనిసరి.



సాక్షి టీవి ఛానల్

దినపత్రిక ప్రచురణ తలకు మించిన భారం అయినప్పటికీ, ముందుగా చెప్పిన ప్రకారం సాక్షి టివి ఛానల్ ప్రసారం మొదలు పెట్టడంలో మాత్రం వెనుకంజ వేయడం లేదు వైఎస్ జగన్. రేపు ఫిబ్రవరి 12తేది నుంచి తెలుగులో సాక్షి టివి ప్రసారాలు ప్రారంభం అవుతున్నాయి. ఇందుకోసం దాదాపు వంద కోట్ల రూపాయలు పెట్టుబడి పెడుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో ఎవరికీ లేనంత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వాడబోతున్నారట.

ఎబిసి సంస్థ, ప్రతి ఆరు నెలల కొకసారి దేశంలోని అన్ని పత్రికల సర్కులేషన్ సంఖ్యను పరిశీలించి సర్టిఫికేట్

తొలి వెబ 3వ పేజీలో



పిబ్బళ్లాన జరగబోతున్న పండుగపబ్బాలు

ముక్కోటితో ప్రారంభం - మూడు సినిమాలు మాయం. **మకరసంక్రాంతి** - గొబ్బియలు గగనం. **మహాశివరాత్రి** - జాగారాల జాడలేదు. **ఉగాది** - పచ్చడి పరార్. **శ్రీరామనవమి** - గుగ్గిళ్ళు గల్లంతు. **వినాయకచవితి** - చందాలతో చాలా అందాలు. **దసరా** - పిల్లిత్తుకెళ్లిన పులిపేషాలు. **దీపావళి** - ప్రమదలకూడా ప్రమిదలపై ప్రేమలేదాయె.

కళ్ళేపి, బుడబుక్కలు, షడ్రుచులు, పంచామృతం, పానకం, తేగలు, గణపతి పత్రి పేర్లు, ధమరకం, గుమ్మడిపూలు, తువ్వాయి, బుర్రకథలు, హరిదాసులు, ఒగ్గుడ్డులు, కీలుగుర్రాలు, కోలాటాలు, గంగిరెద్దులు, ఎడ్లపందేలు, పశువులకు వేసే మేకప్, పరువైన వారితో పసందాలు లాంటి వాని గూర్చి ఇప్పటి తరానికి తెలియనే తెలియదు. వాటిస్థానే రికార్డింగ్ డాన్సులు, మసకచీకట్లో ముద్దులు, స్టైల్సులు, ద్రమ్ములు, 'అరకొబ్బి, ఆబైనా పాబైనా, ఆపై ఏబైనా', రంధ్రాల రవికలు, చిరిగిన చీరలు, అష్టకష్టాలు పడి అబ్బలు సంపాదించిన డబ్బులతో చిల్లమెంకుల్లా, పబ్బుల్లో నిబ్బులపై నిబ్బులు తాగి తూలే కుర్రాళ్ళ పూనకాలు, ఏ సందులో చూచినా దిందులు, ఇక విడిదిని బట్టి విందులు, పిదప డోసును బట్టి డోకులు.

ఈ విధంగా తీర్థయాత్రా స్థలాలు కూడా విహారయాత్రా స్థలాల్ని మరిపిస్తున్నాయి. పాశ్చాత్య అరువుతో మన ప్రాకృత సంస్కృతి కరువైందని, సీవీడో గొప్పగా ఏకరువు బెట్టి లాభంలేదు. ఏ పరిష్కారానికైనా మీడియేటర్లున్నట్లులే పండుగలంటే కేవలం 'పూనకాలు' కాదని తెలియజెప్పేందుకు మీడియావారే పూనుకోవాలి. L.K.G సిలబస్ నుండి టీనేజి మొదలు, మ్యారేజి సిస్టమ్స్‌పైన, ఓల్డేజి కష్టాలమీద కూడా మార్పులెలా తీసుకురావాల్నో దృష్టిపెట్టాల్నే గానీ వారికి మించిన ద్రష్టలు లేరు. కనుకనే ప్రజాస్వామ్య నిర్వచనంలో అది ఫోర్త్ ఎస్టేట్. ఆ వచనం లేకపోతే ఆ నిర్వచనం నిర్వచనమే. గుగ్లిమో, J.గూటన్‌బర్గ్, E.పిటొమెన్, జాన్‌గీ.ఎల్.బర్డ్, తాడ్, వాటర్‌మ్యాన్, P.G.టారీ, మార్కోని, వరుసగా రేడియో, ప్రింటింగ్ ప్రెస్, షార్ట్‌హాండ్, TV, బాల్‌పెన్, ఇంక్‌పెన్, టైప్‌రైటర్, వైర్‌లెస్‌లను కనుగొనక మునుపే, తాటాకుల మీదనే మీడియా నడిచి, ఎన్నో హిస్టారికల్ మార్పులకు నాంది అయింది. జర్నలిజం 4th ఎస్టేటు.కాదు Real Estate... SMSలు ఇవ్వడానికి అనువుగాని గ్రహంబెల్ గనుక, ఈ పండుగల సందర్భాన శుభాకాంక్షలు తెలుపడం సంస్కారం గనుక, సదా మీ శ్రేయోభిలాషి - **డా॥ పెళ్ళకూరు జె.పి.రెడ్డి** - M.B.B.S., FSI., FICUSA **చర్మ & తొలి సెక్సాలజిస్ట్ ఆఫ్ ఇండియా**, రైలుకట్టవీధి, పొగతోట, నెల్లూరు.

సర్కారువారు కదలకుండా తీగతో కట్టేసిన ఫోన్ : 0861-2329559 & 2333666



జన్మదిన శుభాకాంక్షలు

16-01-2009

నిరంతరం కృషి చేస్తూ
విజయ సాధనే లక్ష్యంగా
చేసుకొన్న అసమాన్యులు
అందరికీ స్ఫూర్తి ప్రదాత...
పరిచయం అక్కరలేని ప్రముఖులు
శ్రీ పి.వి. ప్రసన్నరెడ్డి గారు!
ఎడమచేతికి తెలియకుండా
కుడిచేతితో ఎందరినో ఆదుకొన్న మీరు
నిండు నూరేళ్లు
అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో
తులతూగాలని మనసారా కోరుకొంటూ...



ఏ...
పత్తి ధనరాజ్
S/o స్వర్గీయ పత్తి సూరి
శ్రీరాజ్ హైరర్స్
కస్తూరిదేవి గార్డన్స్, ఫత్తేఖాన్‌పేట, నెల్లూరు.
సెల్: 92464 37077

శ్రీ పి.వి. ప్రసన్నరెడ్డి గారు
పారిశ్రామికవేత్త, నెల్లూరు.

Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.